@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
శుక్రవారం 11 సెప్టెంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# ఫలితాలు కన్పించాలి



- నాకు వాస్తవ నివేదికలు కావాలి
- కరవు ప్రాంతాలకు నీళ్లిస్తేనే నాకు సంతృప్తి
- కలెక్టర్లు, అధికారులు, మంత్రుల మధ్య పోటీ ఉండాలి
- కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి**

శాఖలు, అంశాలపై గంటల తరబడి రివ్యూలు చేయడం కాదు... రిజల్ట్స్ కావాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను.. అధికారులను నిర్దేశించారు. రాష్ట్ర సచివాలయంలో 8వ జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమైంది. గురువారం తొలిరోజు సమావేశంలో జిల్లా కలెక్టర్లకు... అధికారులకు వివిధ అంశాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజా సేవకులుగా ఉందాం... ఈగోలు వద్దు అంటూ కలెక్టర్లకు సూచించారు. గత సమావేశంలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులు ఇక - మిగతా3లో



## కుంభకోణాల చరిత్రలో చంద్రబాబు
# ఓ ఆణిముత్యం

- కొడుకును కాపాడుకునే ఆరాటంలో డీఎస్సీ స్కామ్‌ను నిర్వీర్యం
- తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగాలు.. పై నుంచి కింది స్థాయి వరకు కుమ్మక్కు
- మీడియా సమావేశంలో వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి

**తాడేపల్లి**

చంద్రబాబు కుంభకోణాల చరిత్రలో డీఎస్సీ స్కామ్ అనేది ఓ ఆణిముత్యమని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో డీఎస్సీ అంశాలపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. డీఎస్సీ స్కామ్‌ను దగ్గరుండి నిర్వీర్యం చేస్తున్నారని, కొడుకును కాపాడుకోవాలనే ఆరాటంలో చంద్రబాబు ఉన్నారని వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతూ వ్యవస్థలపై నమ్మకం లేకుండా చేస్తున్నారని అన్నారు. ఇలాంటి స్కామ్‌ల వల్లే కాక్రోచ్‌లు (కాక్రోచ్ జనతా పార్టీ.. జెన్ జీ ఉద్యమాన్ని - మిగతా3లో



## ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు

- సర్వం సిద్ధమన్న ప్రధాని మోదీ
- ఈ వారాంతంలో ఢిల్లీ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు
- సర్వం సిద్ధం అంటూ ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్
- హాజరుకానున్న రష్యా, చైనా అధ్యక్షులు పుతిన్, జిన్‌పింగ్
- రాజధానిలో 15,000 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత
- భారత్‌కు ఇది నాలుగోసారి అధ్యక్ష బాధ్యత

## బంగాళాఖాతంలో
# అల్పపీడనం



- అనకాపల్లి జిల్లాలో దంచికొట్టిన వాన
- మత్స్యకారులకు హెచ్చరిక
- ఉత్తర బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం
- దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాలపై ఈ అల్పపీడన ప్రభావం ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు వెల్లడి

**అమరావతి**

ఉత్తర బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకోనున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలపై ఈ అల్పపీడన ప్రభావం ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ - మిగతా3లో

## అంతరిక్షం అందరిదీ,.. బాధ్యత కూడా సమష్టిగా ఉండాలి



- పారిస్‌లో జరుగుతున్న అంతర్జాతీయ స్పేస్ సమ్మిట్‌లో మోదీ వర్చువల్ ప్రసంగం
- అంతర్జాతీయ చట్టాల ఆధారంగా సురక్షిత, శాంతియుత, సుస్థిర అంతరిక్ష వ్యవస్థకు భారత్ మద్దతు
- 'శతాబ్దాలుగా అంతరిక్షం మానవ ఊహాశక్తికి స్ఫూర్తినిచ్చింది
- ఇప్పుడు అంతరిక్ష సాంకేతికత భూమిపై జీవన విధానాన్ని ప్రభావితం చేస్తోంది



## చైనా షిప్‌యార్డ్‌లో అగ్నిప్రమాదం

- కార్గో నౌకలో 20 మంది మృతి
- చైనాలోని కింగ్‌డావో షిప్‌యార్డ్‌లో కార్గో నౌకలో భారీ అగ్నిప్రమాదం
- ఈ దుర్ఘటనలో 20 మంది సిబ్బంది మృతి, ఐదుగురు గల్లంతు
- మరమ్మతుల కోసం ఆగిన 'ఓషన్ మెలోడీ' నౌకలో ఘటన
- సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆదేశం

## ఏపీ రైల్వే కనెక్టివిటీకి కేంద్రం
# గ్రీన్ సిగ్నల్

- అశ్వినీ వైష్ణవ్‌కు చంద్రబాబు కృతజ్ఞతలు
- దక్షిణాదిలో భారీ మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్రం పచ్చజెండా ఊపింది
- ఈ ప్రాజెక్టు ద్వారా ఏపీ , తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటకలకు మేలు కలుగజేస్తుంది
- రూ.10 వేల 21 కోట్ల అంచనా వ్యయంతో పట్టాలెక్కనుంది



**అమరావతి**

రైళ్ల రద్దీకి ఇక చెక్. సరుకు రవాణాలో సరికొత్త వేగం. 2030 నాటికి దక్షిణాది రైల్వే నెట్‌వర్క్ సరికొత్త హంగులతో దర్శనమివ్వబోతోంది. దక్షిణ భారతదేశ రవాణా రంగానికి సరికొత్త జవసత్వాలు అందిస్తూ, దశాబ్దాల రైళ్ల రద్దీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కేంద్ర ప్రభుత్వం మెగా ప్లాన్ సిద్ధం చేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో రూ.10,021 కోట్ల భారీ అంచనా వ్యయంతో 5 మల్టీ-ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా నాలుగు దక్షిణాది రాష్ట్రాల మీదుగా 540 కిలోమీటర్ల మేర సాగే ఈ రైల్వే విస్తరణ, అటు ప్రయాణికులకు ఇటు సరకు రవాణాకు పెను మార్పులు తీసుకురాబోతోంది. తిరుమల శ్రీవారి భక్తులకు కనెక్టివిటీ కష్టాలు తీరనున్నాయి. రేణిగుంట-అరక్కోణం - మిగతా3లో



## 18 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వినియోగం

- కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు
- పిల్లల ఆన్‌లైన్ భద్రతపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- మైనర్లు సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను వినియోగించడంపై రక్షణ చర్యలు కోరుతూ పిటిషన్
- దీనిపై కేంద్రానికి నోటీసులు జారీ చేసిన అత్యున్నత న్యాయస్థానం

## 9 లక్షల ఎకరాల ఫ్రీ హోల్డ్
# భూములకు రిజిస్ట్రేషన్

- 28 లక్షల ఎకరాలు 22--ఏ జాబితా నుండి తొలగింపు
- దీర్ఘకాలిక భూసమస్యలకు శాశ్వత పరిష్కారం
- కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి**

రాష్ట్రంలో శతాబ్దాల కాలంగా కొనసాగుతున్న భూసమస్యలకు చరమగీతం పాడుతూ, భూయజమానులకు వారి ఆస్తులపై సంపూర్ణ హక్కులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఫ్రీ హోల్డ్ చేసిన భూముల్లో నిబంధనల ప్రకారం ఉన్న 9 లక్షల ఎకరాలకు రిజిస్ట్రేషన్లకు అవకాశం - మిగతా3లో

## రిజిస్టర్డ్ పార్టీగా టీవీకే ఈసీ అధికారిక గుర్తింపు



- ప్రజలకు విజయ్ కృతజ్ఞతలు
- తమిళగ వెట్రి కళగం (టీవీకే)కు ఎన్నికల సంఘం గుర్తింపు
- తమిళనాడు, పుదుచ్చేరిలో రిజిస్టర్డ్ రాజకీయ పార్టీగా గుర్తింపు

# అంతరిక్షం అందరిదీ,.. బాధ్యత కూడా సమష్టిగా ఉండాలి

అంతరిక్ష రంగంలో భారత్ వైఖరిని మరోసారి స్పష్టం చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. సురక్షితమైన, భద్రమైన, సుస్థిరమైన అంతరిక్ష వ్యవస్థకు భారత్ మద్దతు ఇస్తుందని తెలిపారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా అంతరిక్ష కార్యకలాపాలు కొనసాగాలని పేర్కొన్నారు. పారిస్‌లో జరుగుతున్న అంతర్జాతీయ స్పేస్ సమ్మిట్‌ను గురువారం వర్చువల్‌గా ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. అంతరిక్షం అందించే అవకాశాలకు హద్దులు లేవని, అయితే దానిపై మనందరి బాధ్యత ఉమ్మడిదేనని మోదీ పేర్కొన్నారు. భారత్ తదుపరి తరం అంతరిక్ష పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాల్లో ఫ్రాన్స్‌తో పాటు ఇతర దేశాలు భాగస్వాములు కావాలని మోదీ ఆహ్వానించారు. 'శతాబ్దాలుగా అంతరిక్షం మానవ ఊహాశక్తికి స్ఫూర్తినిచ్చింది. ఇప్పుడు అంతరిక్ష సాంకేతికత భూమిపై జీవన విధానాన్ని ప్రభావితం చేస్తోంది. వాతావరణ పరిస్థితుల అంచనా నుంచి పంటలు, సముద్రాలు, ప్రజల జీవనానికి సంబంధించిన అనేక అంశాల్లో అంతరిక్ష విజ్ఞానం కీలకంగా మారింది. అంతరిక్ష రంగంలో అవకాశాలు అపారమని, అదే సమయంలో బాధ్యత కూడా అందరిదే. కక్ష్యల్లో ఉపగ్రహాల సంఖ్య పెరుగుతున్న వేళ, సాంకేతికత మరింత శక్తిమంతంగా మారుతున్న సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. భారత్ అంతరిక్ష విధానం 'వసుధైవ కుటుంబకం' అనే భావనపై ఆధారపడి ఉంది. 'వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్' అనే స్ఫూర్తి ఇక భూగ్రహాన్ని దాటి అంతరిక్షానికి కూడా విస్తరించాలి. అంతరిక్షంలో లభించే శాస్త్రీయ సమాచారాన్ని పారదర్శకత, సమగ్రతతో మానవాళి ఉమ్మడి ప్రయోజనాలకు వినియోగించాలి' అని ప్రధాని మోదీ సూచించారు.

**రైతుల నుంచి మత్స్యకారుల వరకు ఇస్రో సేవలు**

భారత్ అంతరిక్ష ప్రయాణానికి భారత అంతరిక్ష పరిశోధన



సంస్థ (ఇస్రో) కేంద్రబిందువుగా ఉందని ప్రధాని తెలిపారు. అత్యుత్తమ సాంకేతిక సామర్థ్యంతో పాటు తక్కువ వ్యయంతో విజయవంతమైన మిషన్లను నిర్వహిస్తూ ఇస్రో ప్రపంచ ప్రశంసలు అందుకుందని పేర్కొన్నారు. ఇస్రో సాంకేతికతలు కేవలం అంతరిక్ష పరిశోధనలకే పరిమితం కాలేదని అన్నారు. రైతులకు వ్యవసాయ సమాచారం, మత్స్యకారులకు సముద్ర సంబంధిత సమాచారం, వాతావరణ అంచనాలు, విపత్తు నిర్వహణ, నావిగేషన్ వంటి అనేక రంగాలకు అవి ఉపయోగపడుతున్నాయని వివరించారు. భారత రాకెట్ల ద్వారా ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 430కుపైగా ఉపగ్రహాలు అంతరిక్షంలోకి వెళ్లాయని ప్రధాని తెలిపారు. ఇస్రో సాంకేతికతలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలు భారత్‌కే కాకుండా ప్రపంచ దేశాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తున్నాయని చెప్పారు.

**2035లో భారతీయ అంతరిక్ష కేంద్రం**

2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని ప్రధాని మోదీ తెలిపారు. 2040 నాటికి భారతీయుడిని చంద్రుడిపైకి పంపాలని ప్రణాళిక రూపొందించుకున్నట్లు వెల్లడించారు.

అంతరిక్ష రంగంలో భారత్ సాధించే పురోగతి ప్రయోజనాలు మానవాళి మొత్తానికి చేరాలన్నదే తమ మార్గదర్శక సూత్రమని ప్రధాని స్పష్టం చేశారు. భారత్ అంతరిక్ష విజయాలను ప్రస్తావించారు ప్రధాని మోదీ. చంద్రయాన్-3 మిషన్? ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువానికి సమీప ప్రాంతంలో సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన తొలి దేశంగా భారత్? నిలిచిందని తెలిపారు. సూర్యుడిపై అధ్యయనం కోసం చేపట్టిన ఆదిత్య-ఎల్1 మిషన్ సూర్యుడి రహస్యాలను ఛేదించే దిశగా కీలక సమాచారాన్ని అందిస్తోందని పేర్కొన్నారు. గతేడాది ఓ భారతీయ వ్యోమగామి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించారని గుర్తుచేశారు.

**ప్రైవేట్ రంగానికీ పెద్దపీట**

ఇస్రోతో పాటు దేశంలోని ప్రైవేట్ అంతరిక్ష రంగం కూడా వేగంగా అభివృద్ధి చెందుతోందని మోదీ అన్నారు. వ్యాపార సంస్థల ఉత్సాహం, ఇస్రో సాంకేతిక నైపుణ్యంతో కలుస్తుండటంతో భారత అంతరిక్ష రంగంలో కొత్త శక్తి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఇస్రోకు ప్రపంచవ్యాప్తంగా లభిస్తున్న విశ్వాసం వెనుక తరతరాల భారతీయ శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణుల కఠోర శ్రమ ఉందని ప్రధాని కొనియాడారు. ఒక్కో మిషన్ విజయంతో వారు ఇస్రోకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. భారత్ అంతరిక్ష కార్యక్రమం ప్రారంభమైన 1960ల నుంచే ఫ్రాన్స్ విశ్వసనీయ భాగస్వామిగా ఉందని మోదీ తెలిపారు. భూ పరిశీలన నుంచి ఆధునిక సాంకేతికతల వరకు ఇరు దేశాల సహకారం విస్తరించిందన్నారు. శాస్త్రీయ నైపుణ్యాన్ని మానవాళి ప్రయోజనాలతో అనుసంధానిస్తూ భారత్, ఫ్రాన్స్ కలిసి పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. భారత్ తదుపరి అంతరిక్ష ప్రయాణంలో ఫ్రాన్స్‌తో పాటు ప్రపంచ దేశాలు 'సహ ప్రయాణికులు'గా మారాలని ఆహ్వానించారు.

# రిజిస్టర్డ్ పార్టీగా టీవీకే ఈసీ అధికారిక గుర్తింపు

నటుడు నుంచి రాజకీయ నాయకుడిగా మారిన తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ ఎన్నికల సంఘం కీలక గుర్తింపు ఇచ్చింది. ఆయన నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే)ను తమిళనాడు, పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతాల్లో రిజిస్టర్డ్ రాజకీయ పార్టీగా ఈసీ గుర్తించింది. అంతేకాదు, పార్టీకి 'విజిల్' ఎన్నికల గుర్తును కేటాయించింది. ఈ పరిణామంపై సీఎం విజయ్? హర్షం వ్యక్తం చేశారు. పార్టీకి అండగా నిలిచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. టీవీకే రాజకీయ ప్రస్థానంలో ఇది కీలక మైలురాయిగా అభివర్ణించారు. రెండేళ్ల క్రితం ప్రారంభమైన టీవీకే, 2026 అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఫలితాలను విజయ్ ప్రస్తావించారు. రాష్ట్ర రాజకీయాల్లో తమ పార్టీ ఎదుగుదలను అపూర్వ అద్భుతంగా అభివర్ణించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో 35 శాతం ఓట్లు రావడం ద్వారా టీవీకేను అతిపెద్ద పార్టీగా ప్రజలు నిలబెట్టారని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పును గౌరవిస్తూ, ప్రజాస్వామ్య శక్తుల సహకారంతో నిజాయితీ, అవినీతి రహిత పాలన అందించేందుకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో తమపై ప్రజల ఉంచిన నమ్మకాన్ని నిరంతర ప్రజాసేవ ద్వారా నిలబెట్టుకుంటాని తెలిపారు.

**'లౌకిక సామాజిక న్యాయమే మార్గం'**

రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తరించడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే పాలన అందించడమే తమ లక్ష్యమని విజయ్? పేర్కొన్నారు. పారదర్శక పాలన, జవాబుదారీతనానికి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజా




సంక్షేమం తమ ప్రభుత్వ విధానాల్లో కీలకంగా ఉంటాయని స్పష్టం చేశారు. టీవీకే రాజకీయ సిద్ధాంత మార్గంలో లౌకికి సామాజిక న్యాయంకు ప్రాధాన్యత ఉంటుందని విజయ్? తెలిపారు. ఈ లక్ష్యంతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తామని చెప్పారు. పార్టీ తొలి ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయడంలో కీలకంగా పనిచేసిన తమిళ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, ప్రచార నిర్వాహకులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

2024లో పార్టీని ప్రారంభించారు విజయ్. 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు టీవీకేకు విజిల్? గుర్తు ఈసీ కేటాయించింది. ఇప్పుడు ఎన్నికల్లో సాధించిన ఘన విజయంతో అదే గుర్తును శాశ్వతంగా ఖరారు చేసింది. దీంతో ఇకపై జరిగే ఏ ఎన్నికల్లోనైనా ఇదే గుర్తుపై టీవీకే పోటీ చేసే అవకాశం లభించింది. తమిళనాడు ఇప్పటికే డీఎంకే , ఏఐఏడీఎంకే, సీపీఐ, వీసీకే, డీఎండీకే వంటి పార్టీలు అధికారిక గుర్తింపు పొందాయి. తాజాగా విజయ్? పార్టీ టీవీకే కూడా ఆ వాటి సరసన చేరింది. దీంతో రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీల సంఖ్య ఏడుకు చేరింది.

**విజయ్ నాయకత్వంలో కూటమి**

ఇదిలా ఉండగా బుధవారం టీవీకే నేతృత్వంలో కొత్త కూటమి ఆవిర్భవించింది. దీనికి "సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయన్స్"అని పేరు పెట్టారు. చెన్నైలోని పనైయూర్‌లో ఉన్న టీవీకే ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన రెండో కూటమి సమన్వయ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. లౌకికవాదం, సామాజిక న్యాయం, తమిళనాడు హక్కుల పరిరక్షణ లక్ష్యాలుగా ఈ కూటమి పనిచేస్తుందని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాణికం ఠాగూర్ తెలిపారు. రానున్న ఉప ఎన్నికల్లో కొత్త కూటమి పేరుతో ఉమ్మడిగా పోటీ చేస్తామని ప్రకటించారు. టీవీకే వ్యవస్థాపకుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కాంగ్రెస్, విదుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే), మరుమలర్చి ద్రవిడ మున్నేట్ర కజగం (ఎండీఎంకే), ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) నాయకులు హాజరయ్యారు. కొత్త కూటమిలో టీవీకేతో పాటు కాంగ్రెస్, వీసీకే, ఎండీఎంకే, ఐయూఎంఎల్ ఉన్నాయి. కూటమి భవిష్యత్ సంస్థాగత నిర్మాణం, ఉమ్మడి కార్యక్రమం, భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయ వ్యవస్థ వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.

# ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు..

ఈ వారాంతంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు దేశ రాజధాని న్యూఢిల్లీ సర్వ సన్నద్ధమైంది. ఈ కీలక కార్యక్రమానికి భారత్ సిద్ధంగా ఉందని, ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ప్రకటించారు. సెప్టెంబర్ 12-13 తేదీల్లో జరిగే ఈ 18వ బ్రిక్స్ సదస్సు కోసం ఢిల్లీలోని భారత్ మండపం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఈ మేరకు ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా ఒక ప్రత్యేక వీడియోను పంచుకున్నారు. ప్రపంచ నేతలకు స్వాగతం పలికేందుకు సిద్ధమైన భారత్ మండపం వీడియోను షేర్ చేస్తూ, "బ్రిక్స్ 2026కు సర్వం సిద్ధం!" అని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో పాల్గొనేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా, ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ సహా పలువురు సభ్య, భాగస్వామ్య, ఆహ్వానిత దేశాల నేతలు ఢిల్లీకి రానున్నారు. 2026 సంవత్సరానికి బ్రిక్స్ కూటమికి భారత్ అధ్యక్షత వహిస్తోంది. 'సుస్థిరత, ఆవిష్కరణ, సహకారం, పునరుత్థానం కోసం నిర్మాణం' అనే థీమ్‌తో ఈ సదస్సును నిర్వహిస్తోంది. "మానవత్వానికే ప్రథమ ప్రాధాన్యం" అనే ప్రధాని మోదీ దార్శనికతకు అనుగుణంగా ఈ థీమ్‌ను ఎంచుకున్నారు. అంతర్గత సహకారాన్ని బలోపేతం చేసుకోవడంతో పాటు, పరస్పర ప్రాధాన్యత ఉన్న ప్రపంచ, ప్రాంతీయ అంశాలపై నేతలు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. సదస్సు నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు, ఇతర ఏజెన్సీలతో కలిసి రాజధానిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. దాదాపు 15,000 మంది పోలీస్ సిబ్బంది, 200 కంపెనీల పారామిలటరీ బలగాలను మోహరించారు. వీవీఐపీల రాకపోకల కారణంగా పలు మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని ప్రజలకు ముందుగానే సూచనలు జారీ చేశారు. భారత్ బ్రిక్స్ కూటమికి వ్యవస్థాపక సభ్యదేశం. 2012, 2016, 2021లో కూడా భారత్ అధ్యక్షత వహించింది. ఇప్పుడు నాలుగోసారి ఈ బాధ్యతను




స్వీకరించింది. 2026తో బ్రిక్స్ కూటమి ఏర్పడి 20 ఏళ్లు పూర్తి కావడం మరో విశేషం. ఈ ఏడాది జనవరి 1న అధ్యక్ష బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి భారత్ దాదాపు 350కి పైగా సమావేశాలు, ఉన్నత స్థాయి కార్యక్రమాలను నిర్వహించి కూటమి వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేసిందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

## చైనా షిప్‌యార్డ్‌లో అగ్నిప్రమాదం..



చైనాలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. కింగ్‌డావో బీహై షిప్‌యార్డ్‌లో మరమ్మతుల నిమిత్తం నిలిపి ఉంచిన ఒక కార్గో నౌకలో భారీగా మంటలు చెలరేగాయి. ఈ విషాద ఘటనలో సుమారు 20 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు గల్లంతయ్యారు. లైబీరియా జెండాతో ఉన్న 'ఓషన్ మెలోడీ' అనే కార్గో నౌకను మరమ్మతుల కోసం షిప్‌యార్డ్‌కు తీసుకువచ్చారు. పనులు జరుగుతున్న క్రమంలో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. ప్రమాదం సంభవించిన సమయంలో నౌకలో మొత్తం 42 మంది సిబ్బంది ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రమాదంపై చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, ప్రమాదానికి గల కారణాలపై తక్షణమే దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నౌకలో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకురావడం, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ప్రధాని లీ కియాంగ్ స్పష్టం చేశారు. చైనా స్టేట్ షిప్‌బిల్డింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడిచే కింగ్‌డావో బీహై షిప్‌యార్డ్, ఆ దేశంలోని అతిపెద్ద నౌకా నిర్మాణ, మరమ్మతు కేంద్రాలలో ఒకటిగా గుర్తింపు పొందింది.

## 18 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వినియోగం



సోషల్ మీడియా, ఇతర డిజిటల్ వేదికలను వినియోగించే పిల్లల భద్రతకు మరింత పటిష్ఠమైన రక్షణ వ్యవస్థ అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. 18 ఏళ్లలోపు పిల్లలతో డిజిటల్ ప్లాట్?ఫామ్?లు నేరుగా ఒప్పందాలు చేసుకోకుండా తగిన నియంత్రణలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణకు అంగీకరించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్?మాల్య బాగ్చీ, జస్టిస్ వీ మోహనతో కూడిన ధర్మాసనం, కేంద్రం, ఇతర సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేసింది. భారత్‌లో కొన్ని రక్షణ చర్యలు అవసరమని విచారణ సందర్భంగా ధర్మాసనం మౌఖికంగా వ్యాఖ్యానించింది. 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్' అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు ఈ పిటిషన్?ను దాఖలు చేసింది. సంస్థ తరపున సీనియర్ న్యాయవాది హెచ్?ఎస్? ఫూల్కా వాదనలు వినిపించారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల వయసు నిబంధనలు, భారత చట్టాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పిటిషన్?లో ప్రధానంగా ప్రస్తావించారు. ఫేస్‌బుక్, స్నాప్‌చాట్ వంటి కొన్ని వేదికలు 13 ఏళ్ల వయసు నుంచే ఖాతాలు తెరవడానికి అవకాశం కల్పిస్తున్నాయని పిటిషనర్ పేర్కొన్నారు. భారత చట్టాల ప్రకారం 18 ఏళ్లలోపు వారంతా మైనర్లుగా పరిగణిస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో పిల్లలు డిజిటల్ వేదికలపైకి ప్రవేశించినప్పుడు వారి వయసును సక్రమంగా నిర్ధారించడం, వారి వ్యక్తిగత సమాచారాన్ని రక్షించడం, ప్రమాదకర కంటెంట్ నుంచి వారిని కాపాడటం వంటి అంశాలపై స్పష్టమైన నియమాలు అవసరమని పిటిషన్ పేర్కొంది.

**సీఎస్ఏఎం కట్టడికి మరింత పటిష్ఠ చర్యలు**

చైల్డ్ సెక్సువల్ ఎక్స్‌ప్లాయిటేటివ్ అండ్ అబ్యూజ్ మెటీరియల్ (జూజూావీ)కు సంబంధించి దేశంలో కఠినమైన శిక్షా నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని సమర్థంగా అమలు చేయడంలో డిజిటల్ వేదికలు విఫలమవుతున్నాయని పిటిషన్‌లో ఆరోపించారు. పిల్లలకు సంబంధించిన అభ్యంతరకర కంటెంట్‌ను గుర్తించి తొలగించేందుకు ఆటోమేటెడ్ కంటెంట్ ఫిల్టరింగ్ వ్యవస్థలను విస్తృతంగా వినియోగించాలని, అలాగే వినియోగదారుల వయసును నిర్ధారించే సమర్థమైన విధానం ఉండాలని కోరారు.

**తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి చేయాలని పిటిషన్**

18 ఏళ్లలోపు పిల్లలతో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు ఎలాంటి ఒప్పందం కుదుర్చుకోకుండా నిబంధనలు రూపొందించాలని పిటిషన్ కోరింది. మైనర్ డిజిటల్ సేవలను వినియోగించాల్సిన పరిస్థితి ఉంటే తల్లిదండ్రులు లేదా చట్టబద్ధ సంరక్షకుడి అనుమతి తప్పనిసరి చేయాలని సూచించింది. అలాంటి అనుమతి ఇచ్చే వ్యక్తి నిజంగా తల్లిదండ్రి లేదా చట్టబద్ధ సంరక్షకుడేనా అన్నది గుర్తింపు ధ్రువీకరణ లేదా ఈ-కేవైసీ ద్వారా నిర్ధారించే విధానం ఉండాలని కోరింది. ఇందుకోసం 2021లోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మధ్యవర్తిత్వ మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా నైతిక నియమాల్లో మార్పులు చేయాలని లేదా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు.

బాలల కిడ్నాప్ కేసుల దర్యాప్తుకు దేశవ్యాప్తంగా ఒకే విధానం

అలాగే పిల్లల కిడ్నాప్?, అపహరణ కేసుల దర్యాప్తుపై దాఖలైన మరో ప్రజాప్రయోజన వ్యాజ్యంపైనా సుప్రీంకోర్టు స్పందించింది. ఇలాంటి కేసుల దర్యాప్తు కోసం దేశవ్యాప్తంగా ఒకే విధమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్?పై కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు మంత్రిత్వ శాఖలకు నోటీసులు జారీ చేసింది. న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. అడ్వొకేట్ ఆన్ రికార్డ్ అశ్వని కుమార్ దూబే ద్వారా పిటిషన్ సమర్పించారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్?మాల్య బాగ్చీ, జస్టిస్ వీ మోహనతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. పిల్లలు కనిపించకుండా పోయినప్పుడు, కిడ్నాప్ లేదా అపహరణకు గురైనప్పుడు పోలీసులు వెంటనే స్పందించేలా ప్రత్యేక విధానం రూపొందించాలని పిటిషన్ కోరింది. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఒకే తరహా స్టాండర్డ్ ప్రశ్నావళి, ప్రత్యేక దర్యాప్తు విధానాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేసింది. కిడ్నాప్, అపహరణ కేసుల దర్యాప్తును కనీసం ఏసీపీ లేదా ఎస్‌హెచ్‌వో స్థాయి అధికారి పర్యవేక్షించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. కేసుల దర్యాప్తును నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేసేలా వ్యవస్థ ఉండాలని పేర్కొంది. ఎఫ్ఐఆర్ నమోదు, దర్యాప్తులో జాప్యం జరిగితే అపహరణకు గురైన చిన్నారులను సురక్షితంగా గుర్తించి తిరిగి తీసుకురావడంలో అవకాశాలు తగ్గుతాయని పిటిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. అదే సమయంలో పిల్లలు అక్రమ రవాణా, లైంగిక దోపిడీ, బలవంతపు శ్రమ, అక్రమ దత్తత వంటి ప్రమాదాలకు గురయ్యే ముప్పు పెరుగుతుందని తెలిపారు. కిడ్నాప్, అపహరణ కేసుల వేగవంతమైన విచారణ కోసం ఎంపీలు, ఎమ్మెల్యేల కేసుల విచారణకు ఉన్న ప్రత్యేక కోర్టుల తరహాలో ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేయాలని పిటిషన్ కోరింది. ఇలాంటి కేసులను ఏడాదిలోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

-మొదటిపేజీ తరువాయి

అధికారులు వెల్లడించారు. ఈ మేరకు తీర ప్రాంత ప్రజలను, మత్స్యకారులను అధికారులు అప్రమత్తం చేశారు.

**ఉత్తరాంధ్రకు వర్ష సూచన**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా బలపడుతోంది. దీని ఫలితంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోని జిల్లాల్లో రానున్న కొద్ది రోజుల పాటు వాతావరణం చల్లబడనుంది. పలుచోట్ల ఆకాశం మేఘావృతమై ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**గంటకు 60 కి.మీ వేగంతో గాలులు**

తీర ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో, గరిష్టంగా 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బలమైన గాలుల కారణంగా తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సముద్ర తీరానికి వెళ్లొద్దని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**మత్స్యకారులకు 48 గంటల హైఅలర్ట్**

సముద్రం అల్లకల్లోలంగా మారిన నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మత్స్యకారులకు అత్యవసర హెచ్చరికలు జారీ చేసింది. రానున్న 48 గంటల పాటు ఎవరూ చేపల వేటకు సముద్రంలోకి వెళ్లరాదని ఆదేశాలు ఇచ్చింది. సముద్రంలో



అలల ఉధ్ధృతి ఎక్కువగా ఉన్నందున చిన్న పడవలు, మరబోట్లు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సమాచార వ్యవస్థల ద్వారా సందేశాలు పంపుతున్నారు. తాజా వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, పోలీసు, మత్స్య శాఖల అధికారులను అప్రమత్తం చేసింది. విపత్తు నిర్వహణ సంస్థ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాతావరణ మార్పులను పర్యవేక్షిస్తోంది.

**అనకాపల్లి జిల్లాలో దంచికొట్టిన వాన**

అల్పపీడన ప్రభావంతో అనకాపల్లి జిల్లాలో వరుణుడు ప్రతాపం చూపాడు. జిల్లాలోని పాయకరావుపేట, నక్కపల్లి తదితర ప్రాంతాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. గత కొద్ది రోజులుగా వేసవి తాపంతో, ఉక్కపోతతో అల్లాడిపోతున్న స్థానిక ప్రజలను ఈ వర్షం పలకరించింది. వాన కారణంగా పలుచోట్ల ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు.

# 9 లక్షల ఎకరాల ఫ్రీ హోల్డ్ భూములకు రిజిస్ట్రేషన్

-మొదటిపేజీ తరువాయి

ఇస్తున్నట్లు చెప్పారు. అయితే ఫ్రీహోల్డ్ భూముల్లో అక్రమాలు చోటుచేసుకున్నట్లు గుర్తించిన 4 లక్షల ఎకరాలపై పూర్తిస్థాయి విచారణ తర్వాత తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వం కక్షపూరితంగా 22--ఏ (నిషేధిత) జాబితాలో చేర్చిన 28 లక్షల ఎకరాలను ఇప్పటికే తొలగించామని తెలిపారు. 22--ఏ తొలగింపు ప్రక్రియను సులభతరం చేస్తూ జీవో నెం.444 జారీ చేశామని, దీని ద్వారా వచ్చిన 28,790 ఎకరాల దరఖాస్తుల్లో ఇప్పటికే 1,100 ఎకరాలను జాబితా నుంచి తొలగించామని, మిగిలిన వాటిపై కూడా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ఇకపై ఏదైనా ప్రైవేట్ భూమిని 22--ఏ జాబితాలో చేర్చాలంటే సంబంధిత అధికారే ఆ భూమి స్వభావాన్ని నిరూపించాల్సి ఉంటుందని, అందుకు స్పష్టమైన విధివిధానాలతో జీవో నెం.445 తెచ్చామని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో పెడితే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వట్టిచెరుకూరు, శెట్టిపల్లి, పుల్లడిగుంట, కంగుంది, అవులపల్లి, గూటుపల్లి సహా కోనసీమ జిల్లాలోని నాలుగు ప్రాంతాల్లో వేలాది మందికి ఆస్తులపై హక్కులు పునరుద్ధరించామని చెప్పారు. కైకలూరు నియోజకవర్గంలోనూ స్థానిక ఎమ్మెల్యే



చొరవతో నాలుగు గ్రామాల్లోని రెండు వేల ఎకరాలకు పైగా నిషేధిత జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. శాశ్వత పరిష్కారానికై 'మీ భూమి -- బ్లాక్‌చైన్ టెక్నాలజీ' ప్రాజెక్ట్ ను అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్ ను విజయవంతం చేసేందుకు కలెక్టర్లు నిరంతరం ప్రాజెక్టు అమలు తీరును పర్యవేక్షించాలన్నారు. గత ప్రభుత్వంలో మాదరి తప్పులకు ఆస్కారం లేకుండా రీ సర్వే 2.0ను సమర్థవంతంగా చేస్తున్నామని, సర్వే శాఖ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరగడం సంతోషకరమని, అయితే వందశాతం తప్పులేకుండా రీ సర్వే చేయాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు.

# కుంభకోణాల చరిత్రలో చంద్రబాబు ఓ ఆణిముత్యం

-మొదటిపేజీ తరువాయి

ఉద్దేశించి) పుట్టుకొస్తున్నాయని పేర్కొన్నారు. డీఎస్సీ కుంభకోణంలో పై నుంచి కింది స్థాయి వరకు కుమ్మక్కయ్యారని, తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగాలు ఇచ్చేశారని వైయస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఖమ్మం (తెలంగాణ)లో జరగని ఈవెంట్ల పేరుతో ఉద్యోగాలు ఇచ్చిన కేసును ఆధారాలతో సహా చూపించారని పేర్కొన్నారు. ఆ జూడో అసోషియేషన్ అధ్యక్షుడు చంద్రబాబు దగ్గరి బంధువు, టీడీపీ ఎంపీ భరత్ అని తెలిపారు. సాఫ్ట్‌బాల్ విషయంలోనూ ఇదే జరిగిందని, దాని అధ్యక్షుడు ఎమ్మెల్యే కూన రవి అని గుర్తు చేశారు. ఈ వ్యవహారాలకు సంబంధించిన ఆధారాల ఆధారంగా దొంగ సర్టిఫికెట్లను గుర్తించినట్లు స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొంటూ.. కుంభకోణం జరిగిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏంటని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు. డీఎస్సీ స్కామ్‌లో వాస్తవాలు బయటపడుతున్నా.. దాన్ని కప్పిపుచ్చేందుకు కూటమి ప్రభుత్వం పడరాని పాట్లు పడుతోందని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పోర్ట్స్ కోటాలో అర్హతలు లేని వారికి ఉద్యోగాలు ఇచ్చారని, ఏడుసార్లు




వెరిఫికేషన్ చేసిన తర్వాతే నియామకాలు చేపట్టామని అధికారుల ద్వారా చెప్పిస్తూ ఇప్పుడు కవర్‌అప్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఏ పరీక్ష రాయకుండానే విశాఖపట్నంకు చెందిన యోగేశ్వరరావుకు స్పోర్ట్స్ కోటాలో ఎస్‌జీటీ ఉద్యోగం ఇచ్చారని ఆరోపించారు. ఆయనతో పాటు ఆయన సోదరికి కూడా ఉద్యోగం ఇచ్చారని, కుటుంబం మొత్తానికీ 'ఫ్యామిలీ ప్యాకేజీ'లా పోస్టులు కట్టబెట్టారని విమర్శించారు. ఈ వ్యవహారంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) కీలకంగా వ్యవహరించిందన్నారు. యోగేశ్వరరావు, మోహినీదేవి పేర్లు తాము నిర్వహించిన ఈవెంట్‌లో లేవని తెలంగాణ ఖోఖో అసోసియేషన్ స్పష్టం చేసిందని వైయస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. అయినప్పటికీ వారు పోటీల్లో పాల్గొన్నట్లు చూపించి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. ప్రగడ కల్యాణి విషయంలోనూ ఇదే తరహా వ్యవహారం జరిగిందన్నారు. ఆమె కబడ్డీ పోటీలో పాల్గొన్నట్లు పేర్కొన్నప్పటికీ.. 2003లో నాగార్జున యూనివర్సిటీలో సౌత్ జోన్ కబడ్డీ పోటీలు జరిగాయని, కాబట్టి ఆమె సమర్పించింది నకిలీ సర్టిఫికెట్‌గా తేలిందని ఆయన చెప్పారు. ఈడిగ ప్రభాకర్ వ్యవహారాన్ని కూడా వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రస్తావించారు. ఆయన టెట్‌కు క్వాలిఫై కాలేదని, కనీస విద్యార్హత కూడా లేదని డీఈవో స్వయంగా వెల్లడించారని తెలిపారు. అయినా ఉద్యోగం ఎలా వచ్చిందని ప్రశ్నించారు.

# రెబల్స్ డేంజర్ బెల్స్

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల వేడి క్రమంగా పెరుగుతోంది. ఈ ఎన్నికలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత కీలకంగా చూస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన పరాజయం తర్వాత గ్రామీణ, పట్టణ స్థాయిలో తమ పార్టీకి ఎంతమేర బలం ఉందో నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను ఒక అవకాశంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. గతంతో పోలిస్తే కేడర్‌లో ఉత్సాహం పెరిగిందని, ప్రజల్లో కూడా తమకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయని వైసీపీ నాయకత్వం అంచనా వేస్తున్నట్లు సమాచారం.పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నియోజకవర్గాల ఇన్‌చార్జిలతో ఇప్పటికే ఎన్నికల సన్నద్ధతపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా స్థానిక ఎన్నికల్లో ఎక్కడా పోటీ లేకుండా ఏకగ్రీవంగా స్థానాలు వదిలేయకూడదనే సంకేతాలను పార్టీ శ్రేణులకు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రతి ప్రాంతంలో అభ్యర్థులను సిద్ధం చేసి, క్షేత్రస్థాయిలో పార్టీ ఉనికిని బలంగా చూపించాలని సూచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని వైసీపీ భావిస్తోంది.మరోవైపు అధికార కూటమిలోని తెలుగుదేశం పార్టీ , జనసేన పార్టీ , భారతీయ జనతా పార్టీ మధ్య స్థానిక సంస్థల సీట్ల పంపకం అంత సులభంగా ఉండకపోవచ్చని వైసీపీ అంచనా వేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా స్థానిక స్థాయిలో కూడా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఒకే నిర్ణయంతో పనిచేస్తారా అనే సందేహాలు ఉన్నాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. స్థానిక రాజకీయాల్లో వ్యక్తిగత బలం, వర్గ సమీకరణాలు ఎక్కువగా ప్రభావం చూపుతాయి. దీంతో టికెట్ దక్కని ఆశావహులు స్వతంత్రంగా లేదా రెబల్ అభ్యర్థులుగా బరిలోకి దిగే అవకాశముందని వైసీపీ లెక్కలు వేస్తోంది.అయితే ఈ అంచనాలన్నింటికంటే ముఖ్యంగా జగన్ ప్రచారం కీలకమవుతుందని పార్టీ నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ చైర్‌పర్సన్ పదవులు, మేయర్ స్థానాలు, జెడ్పీ పీఠాలు వంటి పదవులు స్థానిక రాజకీయాల్లో గణనీయమైన ప్రభావం చూపుతాయి. జిల్లా కేంద్రాలు, ప్రధాన నగరాల్లో వచ్చే ఫలితాలు భవిష్యత్ రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే జగన్ కనీసం కీలక జిల్లాలు, ముఖ్యమైన ప్రాంతాల్లో సభలు నిర్వహిస్తే పార్టీకి ఊపు వస్తుందని నాయకులు అభిప్రాయపడుతున్నట్లు సమాచారం2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో జగన్ ప్రచారానికి దూరంగా ఉన్నారు. అయితే అప్పటికి వైసీపీ అధికారంలో ఉండటం, ప్రభుత్వ యంత్రాంగం మరియు రాజకీయ పరిస్థితులు తమకు అనుకూలంగా ఉండటం వంటి అంశాలు పార్టీకి కలిసివచ్చాయి. ఇప్పుడు పరిస్థితి భిన్నంగా ఉండటంతో నాయకత్వం మరింత చురుగ్గా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.కూటమి ప్రభుత్వంపై జగన్ చేసే విమర్శలు, స్థానిక సమస్యలపై ఆయన ప్రసంగాలు ప్రజల్లోకి తీసుకెళ్లగలిగితే పార్టీకి అదనపు ప్రయోజనం కలుగుతుందని వైసీపీ నేతలు ఆశిస్తున్నారు. అయితే ఆయన రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేస్తారా, లేక ఎంపిక చేసిన ప్రాంతాలకే పరిమితమవుతారా అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. స్థానిక ఎన్నికల షెడ్యూల్, రాజకీయ పరిస్థితులను బట్టి జగన్ ప్రచారంపై తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

## ఫలితాలు కన్పించాలి




-మొదటిపేజీ తరువాయి

నుంచి తప్పనిసరి కావాలన్నారు. ఓనర్షిప్ తీసుకోగలిగితేనే... లీడర్షిప్ ఇవ్వగలరంటూ అంటూ మంత్రులకు, అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."27 నెలల్లో అనేక వ్యవస్థాగత మార్పులు చేశాం. ఆ ఫలితాలు కనిపిస్తున్నాయి. 28 కొత్త పాలసీలతో అవకాశాలను అన్ లాక్ చేశాం. రియాక్టివ్ గవర్నెరీ ?స నుంచి ప్రో యాక్టీవ్ గవర్నెరీ ?సకు వెళ్లాలి. ఫైల్ పెండింగ్ అంటే అభివద్ధి పెండింగే. ఫిర్యాదు పెండింగ్ అంటే ప్రజలకు న్యాయం పెండింగ్. విజన్ ఉన్నా.. దాన్ని అమలు చేయకుంటే... అవి నెరవేరని ఆశలుగానే మిగిలిపోతాయి. ఇప్పుడు కాలం మారింది... పనిచేస్తేనే సరిపోదు.. ఫేక్ ప్రచారాలకు కౌంటర్ కూడా ఇవ్వాలి. ఫేక్ ప్రచారం చేస్తుంటే లీడ్ తీసుకుని రియాక్ట్ అవ్వాలి. ప్రభుత్వాన్ని మభ్యపెట్టే నివేదికలు వద్దు...వాస్తవాలు చెప్పాలి. రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెరీ ?స మొత్తంగా 12 గంటలు జరుగుతుంది... ఇది చాలా కీలకం. సమస్యను దాచిపెడితే పెద్దది అవుతుంది... ఓపెన్ గా చర్చిస్తే పరిష్కారం లభిస్తుంది. సాధారణ పరిపాలన కాదు... ప్రజలు మెచ్చే సుపరిపాలన కావాలి. శాఖలు పోటీ పడాలి. జిల్లాలు పోటీ పడాలి. సెక్రటరీలు పోటీ పడాలి, కలెక్టర్లు పోటీ పడాలి. బెస్ట్ ప్రాక్టీసెస్ షేర్ చేసుకుందాం...బెస్ట్ పాలసీలు అమలు చేద్దాం. వన్ స్టేట్--వన్ విజన్--వన్ టీమ్--వన్ మిషన్... అదే స్వర్ణాంధ్ర."అని ముఖ్యమంత్రి అన్నారు.

"మనకు ఉన్న అవకాశాలను అరీ లాక్ చేయగలిగాం. ప్రతి శాఖలోనూ సంస్కరణలు తీసుకువచ్చాం. ప్రతి జిల్లాలోనూ 25 టాప్ ప్రాజెక్టులను గుర్తించాలి... నియోజకవర్గానికి 10--15 ప్రాజెక్టులను ప్రాధాన్యతగా గుర్తించి అభివద్ధి చేయాలి. జిల్లాల్లో గ్రోత్ ఇంజన్లను గుర్తించి దానికి అనుగుణంగా సంపద, ఆదాయాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలి. కోనసీమ కొబ్బరికి, వరికి ఫేమస్ కానీ ఇప్పుడు ఆదాయంలో వెనుకపడింది. నూతన ఆదాయ మార్గాల్ని అన్వేషించాలి. కొత్త అవకాశాలను అందిపుచ్చుకుని ఏలూరు జిల్లా ఇప్పుడు అత్యుత్తమ జిల్లాగా మారింది. అందుకే అవకాశాలను అన్ లాక్ చేయాలని పదేపదే చెబుతున్నాను. ప్రతిస్పందించే పాలన ద్వారా సుపరిపాలన అందించాలి. క్షేత్రస్థాయిలో ప్రజలను కలవాలి. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్య పరిష్కారంపై సత్వరం స్పందించాలి. జిల్లా కలెక్టర్లుగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి... మంచి జ్ఞాపకాలను మిగుల్చుకోవాలి. మా హయాంలో పలానా జిల్లాలో ఈ పని చేశామని ప్రతి కలెక్టర్ గర్వంగా చెప్పుకునేలా పనిచేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో ఇజ్రాయెల్ నుంచి డ్రిప్ టెక్నాలజీని తీసుకువచ్చి రాష్ట్రంలో అమలు చేశాం. గతంలో రూ.16 మీటరు డ్రిప్ పైప్ ఖరీదు. ఇప్పుడు 30 ఏళ్ల ద్రవ్యోల్బణం తర్వాత రూ.1.60 పైసలకే దొరుకుతోంది. రాయలసీమ జిల్లాల్లో డ్రిప్ ద్వారా చేసిన సాగు, సష్టించిన సంపదే దీనికి ఉదాహరణ. పట్టిసీమ ప్రాజెక్టును కొందరు వ్యతిరేకించారు. కానీ ఆదే ప్రాజెక్టు నుంచి ఇప్పటి వరకూ 500 టీఎంసీల నీటిని తరలించగలిగాం. ప్రకాశం బ్యారేజీని 200 సార్లు ఇప్పటి వరకూ నింపగలిగాం. డెల్టా ప్రాంతానికి నీరు ఇచ్చాం. ముఖ్యమంత్రి చంద్రబాబు సష్టించిన నిశ్శబ్ద నీటి ప్రయాణాన్ని రాష్ట్ర ప్రజలు, దేశం కూడా గుర్తించింది. రైతుల గురించి సీఎం పడుతున్న నిరంతర తపనను ఎకనమిక్ టైమ్స్ పత్రిక వాటర్ మాన్ గా ఆయన్ను కీర్తిస్తూ కథనం రాసింది. ఇది సీఎం సాధించిన విజయం.. ముఖ్యమంత్రి విజయంలో ఏపీ అభివద్ధి ఉంది." అని మంత్రి అన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్సులో మంత్రులు, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీ రైల్వే కనెక్టివిటీకి కేంద్రం గ్రీన్ సిగ్నల్



-మొదటిపేజీ తరువాయి

మార్గంలో రైళ్లు ఇకపై జెట్ స్పీడ్‌తో పరుగులు పెట్టనున్నాయి. కేంద్ర కేబినెట్ ఆమోదించిన మెగా రైల్వే ప్రాజెక్టులలో భాగంగా రూ.1,157 కోట్లతో ఏపీ పరిధిలో చేపట్టబోయే 3, 4వ లైన్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.

**తెలుగు రాష్ట్రాల రవాణా రంగానికి జీవనాడి**

దక్షిణ భారతదేశంలో దశాబ్దాలుగా ప్రయాణికులను వేధిస్తున్న రైళ్ల రద్దీ సమస్యకు చెక్ పెట్టేందుకు, సరుకు రవాణాను పరుగులు పెట్టించేందుకు కేంద్ర కేబినెట్ భారీ మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటకలను కలుపుతూ 10,021 కోట్ల అంచనా వ్యయంతో 5 నూతన ప్రాజెక్టులు పట్టాలెక్కనున్నాయి. పీఎం గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ కింద చేపడుతున్న ఈ భారీ కసరత్తు ద్వారా మొత్తం 17 జిల్లాల్లో 540 కిలోమీటర్ల మేర నూతన రైల్వే లైన్ల విస్తరణ జరగనుంది.

అరక్కోణం - రేణిగుంట మధ్య 77 కిలోమీటర్ల మూడు, నాలుగు లైన్ల నిర్మాణం ఈ ప్రాజెక్టులో భాగంగా ఉన్నాయి. ఇవి పూర్తైతే ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీకి పూర్తిగా తెరపడనుంది. తిరుమల వేంకటేశ్వర స్వామి , తిరుచానూరు పద్మావతి అమ్మవారు, అలాగే తిరుత్తణి సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయానికి వెళ్లే లక్షలాది మంది భక్తులకు ఈ అదనపు లైన్లు వేగవంతమైన ప్రయాణాన్ని అందిస్తాయి. 2029 -30 నాటికి పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టులు తెలుగు రాష్ట్రాల రవాణా రంగానికి జీవనాడిలా మారబోతున్నాయని రైల్వే వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**వైష్ణవ్‌కు కృతజ్ఞతలు చెప్పిన చంద్రబాబు**

ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే అనుసంధానాన్ని బలోపేతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం కీలక సహకారం అందించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల పరిధిలో, రేణిగుంట-అరక్కోణం మార్గంలో 46 కిలోమీటర్ల మేర మూడో-నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఆయన ప్రకటించారు. సుమారు రూ.1,157 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు వల్ల ఆ మార్గంలో రద్దీ గణనీయంగా తగ్గడమే కాకుండా, రైళ్ల రాకపోకలలో సమయపాలన మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. తిరుపతికి రైలు అనుసంధానం మెరుగుపడటం వల్ల శ్రీవారి ఆలయాన్ని సందర్శించే భక్తులకు, ఇతర ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన వివరించారు. అలాగే ఈ ప్రాజెక్టు సరుకు రవాణా సామర్థ్యాన్ని పెంచడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి ఈ కీలక నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రకాశం జిల్లాలో రాష్ట్ర ఆహార కమిషన్ కొరడా

**పాఠశాలలు, అంగన్వాడీలు, రేషన్ షాపులు, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో విస్తృత తనిఖీలు**

**కూచిపూడి పాఠశాలలో భోజనంపై తల్లిదండ్రుల ఫిర్యాదు**

**ఒంగోలు, సెప్టెంబర్ 11(ప్రకాశం ఒ మార్కాపురం జిల్లా మీ వార్త ప్రతినిధి)** విద్యార్థులు, చిన్నారులకు అందుతున్న ఆహారం నాణ్యత, ప్రజలకు అందుతున్న రేషన్ సరుకుల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ "చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి" ప్రకాశం జిల్లాలో రెండు రోజులపాటు విస్తృత తనిఖీలు నిర్వహించారు. సెప్టెంబర్ 8, 9 తేదీల్లో మర్రిపూడి, సింగరాయకొండ, మద్దిపాడు, చీమకుర్తి, దర్శి, తాళ్లూరు, ఒంగోలు మండలాల్లో పర్యటించిన ఆయన అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ రేషన్ షాపులు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మహాత్మ జ్యోతిబాపూలే గురుకులం (బాలికలు), కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, అంబేద్కర్ గురుకులం (బాలికలు), ఏపీ మోడల్ స్కూల్, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌తో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా విద్యార్థులు, చిన్నారులకు అందిస్తున్న భోజనం నాణ్యత, ఆహార పదార్థాల నిల్వలు, వంటశాలల పరిశుభ్రత, మెనూ అమలు, రేషన్ సరుకుల నాణ్యత, పంపిణీ విధానం తదితర అంశాలను





అధికారులు పరిశీలించారు. సంబంధిత సిబ్బందితో వివరాలు తెలుసుకోవడంతో పాటు క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించే ప్రయత్నం చేశారు.

**కూచిపూడి పాఠశాలలో భోజనంపై తల్లిదండ్రుల ఫిర్యాదు:**

మర్రిపూడి మండలం కూచిపూడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని, పిల్లలు భోజనం సరిగా తినడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. పాఠశాలలో అందుతున్న భోజన నాణ్యతపై తల్లిదండ్రులు వ్యక్తం చేసిన ఆందోళనను అధికారులు పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందనే అంశం ఈ సందర్భంగా ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లాలోని వివిధ సంక్షేమ సంస్థలు, విద్యాసంస్థలు, రేషన్ షాపుల్లో నిర్వహించిన ఈ తనిఖీల ద్వారా ఆహార భద్రత, నాణ్యత, సంక్షేమ పథకాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు అయింది. తనిఖీల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎస్.పద్మశ్రీ, సివిల్ సప్లైస్ మేనేజర్ రమేష్ బాబు, ఐసీడీఎస్ పీడీ శ్రీమతి పద్మా సునంద, జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు వేణుగోపాల్, శివతేజ, బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ నిర్మల జ్యోతి, డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ ఎల్.వరలక్ష్మి, జీసీడీవో కె.హేమలతతో పాటు లీగల్ మెట్రాలజీ అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమృత అయ్యప్ప సేవా సమితిఆధ్వర్యంలో,అన్నదానం

**మచిలీపట్నం సెప్టెంబర్ 10(మీ వార్త ప్రతినిధి)** మచిలీపట్నం కోనేరు సెంటర్ లోగురువారం ఘంటసాల మురళి స్వామి పర్యవేక్షణలో దాతల సహకారంతో అమృత అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో వేలాదిమందికి ప్రతి అమావాస్యకు అన్న సమారాధన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఘంటసాల మురళి స్వామి తెలిపారు.వినాయక చవితికి వింత పోకడలు పోకుండా వినాయక చవితి పందిర్లలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన వేదాల్లో ఉన్న మన సంస్కృతిని తెలిపే చాగంటి కోటేశ్వరావు ప్రవచనాలు భక్తి గీతాలు మాత్రమే భక్తులు ఆలకించే విధంగా కమిటీ వారు ఏర్పాటు చేయాలని మురళి స్వామి కమిటీ పెద్దలకు విజ్ఞప్తి చేశారు.జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డంరాజు మాట్లాడుతూధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే భగవద్గీత సారాంశమని ధర్మాన్ని కాపాడ్డానికి లోకకళ్యాణార్థం శ్రీమహావిష్ణువు త్రేతాయుగంలో రాముడు గా ద్వాపర యుగంలో




కృష్ణుడుగా మానవ రూపంలో జన్మించి వారు చూపిన బాట మానవ జీవితానికి ఆదర్శమని శ్రీరామ చంద్ర మూర్తి ఏకపత్ని వ్రతుడుగా, కొడుకుగా,అన్నగా, భర్తగా, రాజుగా,త్యాగమూర్తిగా ప్రతి ఒక్కరికి ఆదర్శమని గడ్డం రాజు పేర్కొన్నారు ధర్మాన్ని కాపాడ్డానికి శ్రీకృష్ణ పరమాత్ముడు భగవద్గీతను అందించి అందులో తత్వాలను మానవుడు ఆచరిస్తే సన్మార్గాన్ని పొంది మానవుడు ఉన్నత స్థితులకు ఎదిగి మహనీయుడిగా వెలుగొందుతారని గతం రాజు పేర్కొన్నారు ద్వాపర యుగంలో శ్రీకృష్ణ పరమాత్ముడు అర్జునుడికి భగవద్గీతను బోధించి ధర్మసంస్థాపన కొరకు యుద్ధం తప్పదని ధర్మాన్ని కాపాడిన శ్రీకృష్ణ పరమాత్ముడు అందించిన భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదివి పిల్లలతో చదివించాలని సనాతన ధర్మ విశిష్టత భావితరాలకు అందించాల్సిన బాధ్యత హైందవ సంస్కృతిని ఆచరించే ప్రతి ఒక్కరిపై ఉందని గడ్డం రాజు తెలిపారు .ఈ కార్యక్రమంలో అమృత అయ్యప్ప సేవాసమితిసభ్యులుకోకసత్యన్నారాయణ,కోనప్రసాద్,సూరిబాబు,పాకలపాటిశివ, మహారెడ్డి సత్యనారాయణ గుడ్లవల్లేరుచంద్రశేఖర్ భక్తులు అన్న ప్రసాద వితరణ సేవకులు ప్రజలు పాల్గొన్నారు.జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డం రాజు

# వితంతు పెన్షన్ల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్‌కు కృతజ్ఞతలు

**అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ పడవల మోహన్ త్రినాథ్**

**పెడన సెప్టెంబర్ 10(మీ వార్త ప్రతినిధి)** పెడన నియోజకవర్గం వితంతు సోదరీమణుల తరఫున కృతజ్ఞతలు పెడన నియోజకవర్గంలోని వితంతు సోదరీమణుల సమస్యను గుర్తించి తక్షణ పరిష్కారం చూపేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గారికి వితంతు సోదరీమణుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ కింద వితంతు పింఛన్‌కు దరఖాస్తు చేసుకోవాలంటే రేషన్ కార్డులో మరణించిన భర్త పేరు తొలగించడం అవసరం. అయితే ఈ ప్రక్రియకు గతంలో రెండు మూడు నెలల సమయం పట్టే పరిస్థితి ఉండటంతో, పింఛన్ దరఖాస్తుకు ప్రభుత్వం విధించిన గడువు ముగిసేలోపు ప్రక్రియ పూర్తికాక వితంతు సోదరీమణులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది.

ఈ సమస్యను ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గారు గమనించి సంబంధిత అధికారులతో మాట్లాడి, రేషన్ కార్డులో భర్త పేరు తొలగింపు ప్రక్రియను ఎమ్మార్వో కార్యాలయం లాగిన్ ద్వారా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నారు.

ఎమ్మెల్యే గారి సూచనల మేరకు ఈ ప్రక్రియను వేగవంతంగా అమలు చేస్తూ, దరఖాస్తుదారుల సమస్యలను ఒకరోజులోనే పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఎమ్మార్వో శ్రీమతి రాజ్యలక్ష్మి గారికి కూడా వితంతు సోదరీమణుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ , ఎమ్మార్వో రాజ్యలక్ష్మి తీసుకుంటున్న చర్యలుఅభినందనీయమని అంతర్జాతీయ మానవ



హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ పడవల మోహన్ త్రినాథ్ పేర్కొన్నారు.

అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్
యూత్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్
పడవల మోహన్ త్రినాథ్

## నారాయణపురం యు పి హెచ్ సి పరిధిలో దోమల నిర్మూలన కార్యక్రమం

**మచిలీపట్నం సెప్టెంబర్ 10(మీ వార్త ప్రతినిధి)** నారాయణపురం యు పి హెచ్ సి ప్రాంగణంలో దోమల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి గారి ఆదేశాల మేరకు, జిల్లా మలేరియా అధికారి శ్రీమతి జ్ఞానశ్రీ గారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టారు. నారాయణపురం పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి, దోమల లార్వా వృద్ధిని నియంత్రించేందుకు గంబూసియా చేపలను విడుదల చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డా. సుబ్రహ్మణ్యం గారు, డా. వీరేంద్ర గారు, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీ రాఘవేంద్ర గారు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు సూచనలు

దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను నివారించేందుకు ప్రజలు క్రింది సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు:

ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. వారానికి కనీసం ఒకసారి నీటి నిల్వ పాత్రలు, ట్యాంకులు, కూలర్లు మొదలైన వాటిని ఖాళీ చేసి శుభ్రం చేయాలి. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ కవర్లు, పనికిరాని పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా తొలగించాలి. . నీటి ట్యాంకులు, డ్రమ్ములు మరియు ఇతర నీటి నిల్వ పాత్రలను మూతలతో పూర్తిగా కప్పి ఉంచాలి.. ఇంటి చుట్టుపక్కల డ్రైనేజీలు మరియు లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉంటే వెంటనే సంబంధిత ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలి. పగలు మరియు రాత్రి దోమల కాటు నుంచి రక్షణ పొందేందుకు దోమతెరలు, దోమల నివారణ సాధనాలు ఉపయోగించాలి.

జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వణుకు వంటి లక్షణాలు కనిపిస్తే స్వయంగా మందులు తీసుకోకుండా వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి..

ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటి తనిఖీలకు వచ్చినప్పుడు వారికి సహకరించి, లార్వా ఉన్న ప్రదేశాలను గుర్తించేందుకు సహకరించాలి.

. "ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే "పాటించాలని అన్నారు.





## ఏపీ విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు..

**జీలుగుమిల్లి.( మీ వార్త ప్రతినిధి)**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ చిర్రి బాలరాజు మర్యాదపూర్వకంగా కలిసి, పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధి, పాఠశాలల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన మరియు మెరుగుదలతో పాటు ప్రజలకు అవసరమైన ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి శ్రీ నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. పోలవరం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేలా సహకరించాలని ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీ నారా లోకేష్ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు..

## సీఎం చంద్రబాబునాయుడు స్వాగతం పలికిన - మాజీ సర్పంచ్ తాతకాపు



**మామిడికుదురు సెప్టెంబర్ 10(మీ వార్త విలేఖరి రవి).** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి స్వాగతం పలికిన మండల సర్పంచ్ అడబాల తాతకాపు.

## 19 ఎద్దులతో లారీ పట్టివేత



**కృత్తివెన్ను సెప్టెంబర్ 10(మీ వార్త ప్రతినిధి)** కృత్తివెన్ను మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో అక్రమంగా తరలిస్తున్న 19 ఎద్దులతో కూడిన లారీని కూటమి, విశ్వహిందూ పరిషత్ నాయకులు పట్టుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా తుని నుంచి నెల్లూరు జిల్లాకు ఎద్దులను తరలిస్తున్నట్లు గుర్తించారు. లారీని అడ్డుకుని అందులో ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, ఎద్దులతో సహా లారీని కృత్తివెన్ను పోలీసులకు అప్పగించారు.

## రైలుపేట యూ.పి.హెచ్.సి పరిధిలోని 12 వ సచివాలయం

**దోమ లార్వ నియంత్రణ కోసం గంభీషయా ఫిష్ రిలీజ్**

**మచిలీపట్నం సెప్టెంబర్ 10(మీ వార్త ప్రతినిధి)** జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్ దయాకర్ ,జిల్లా మలేరియా అధికారి అల్లాడ జ్ఞానశ్రీ ఆదేశాల మేరకు రైలుపేట యూ.పి.హెచ్.సి పరిధిలోని 12 వ సచివాలయం చెందిన రైలుపేట ఏరియా లో దోమ లార్వ నియంత్రణ కోసం గంభీషయా ఫిష్ రిలీజ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ భట్రాజు సూరిబాబు గారు, హెల్త్ అసిస్టెంట్ మేడూరి చంద్ర మోహన్ మరియు ఏ.యన్.యమ్, ఆశాలు పాల్గొన్నారు



## పెడన మండలం "కొంగంచర్ల లో పొలం పిలుస్తోంది"




**పెడన సెప్టెంబర్ 10(మీ వార్త ప్రతినిధి)** కొంగం చెర్ల, కుమ్మరిగుంట గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని వరి పొలాలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి సజ్జా జెన్నీ మాట్లాడుతూ సెప్టెంబరు 15వ తేదీలోగా రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవడంతో పాటు ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. పంట నమోదు ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**అరకు వేలి సెప్టెంబర్ 10 మీ వార్తా న్యూస్** ప్రతినిధి,,,జిల్లా స్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయులుగా విద్యారంగంలో విశేష సేవలందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉత్తమ గురువులను అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘ నాయకులు ఘనంగా సత్కరించింది.అరకు వేలి మండలం గిరిజన ఉద్యోగుల భవనంలోని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి ఉత్తమ సేవలందించిన గురువులను ఘనంగా సన్మానించారు.విద్యారంగంలో విశిష్ట సేవలందిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషిచేసిన జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను వారు సాలువల తో సత్కరించి అభినందనలు తెలిపారు.ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన గ్రహితల్లో పిజిహెఎమ్ టి. నాగేశ్వరరావు,హెచ్ ఎం సుబ్బారావు,ఎల్ ఈ ఎల్ హెచ్ ఎం గుండు, ఉపాధ్యాయులు జి.అద్దు,ఎస్. సింహాచలం, కె.



జగన్నాథం, పిఈటి బి. ప్రసాద్, ఉన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అరకువేలి మండల అధ్యక్షుడు పి. ఆనందరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు బోధించే వ్యక్తి మాత్రమే కాదని విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సమాజ అభివృద్ధిలో గురువుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఉపాధ్యాయుడు సమాజానికి దిశా నిర్దేశం చేసే మార్గదర్శని ఉత్తమ ఉపాధ్యాయుల సేవలను గుర్తించి గౌరవించడం ద్వారా మరింత మంది ఉపాధ్యాయులకు స్ఫూర్తి కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి త్రినాథ్, జోనల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నందో, జోనల్ సెక్రెటరీ సింహాచలం, అప్పన్న ,ధనుర్జయ్, చందు, స్వామి, రాజేష్,గంగరాజు, ఈశ్వరరావు, కొండబాబు, కృష్ణ, మహాదేవ్, బాబ్జి, శేఖర్,బోయి గోపాల్,వెంకట్, బడ్నాయిని గోపాల్, సత్యనారాయణ తదితర ఉపాధ్యాయ ఉద్యోగుల సంఘ నాయకులు పాల్గొన్నారు

# ఆరు స్వర్ణ పతకాలు సాధించిన మహిళా కానిస్టేబుల్ విజయను ఘనంగా సత్కరించిన సిఐ వినోద్ బాబు ,,

**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,,సెప్టెంబర్ 10 :** రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీల్లో అసాధారణ ప్రతిభ కనబరిచి ఆరు స్వర్ణ పతకాలు సాధించిన మహిళా కానిస్టేబుల్ వంటరి విజయను గురువారం సిఐ ఎం వినోద్ బాబు, స్టేషన్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. శాలువాలు కప్పి, పూలదండలు మెడలో వేసి ఘనంగా సన్మానించారు. పూల బోకేలు అందజేసి అభినందించారు..ఈ సందర్భంగా సిఐ వినోద్ బాబు మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో మహిళా కానిస్టేబుల్ విజయ అత్యంత ప్రతిభ కనబరచి ఆరు గోల్డ్ మెడల్స్ సాధించి పోలీస్ శాఖకు, పాయకరావుపేట పోలీస్ స్టేషన్‌కు గర్వకారణంగా నిలిచారన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో 2026 సెప్టెంబర్ 1 నుంచి 4 వరకూ నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీల్లో విజయ వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొన్న విజయ అద్భుతమైన ప్రతిభ కనబరిచారన్నారు. ఈ పోటీల్లో ప్రత్యర్థులను అధిగమిస్తూ ఏకంగా ఆరు విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించి ఆరు స్వర్ణ పతకాలను తన ఖాతాలో వేసుకున్నారని చెప్పారు.

5000 మీటర్ల పరుగుల పోటీల్లో ప్రథమ స్థానం, 1500 మీటర్ల పరుగుల పోటీల్లో ప్రథమ స్థానం, 800 మీటర్ల పరుగుల పోటీల్లో ప్రథమ స్థానం, 4 ఐ 400 మీటర్లు, రిలేలో ప్రథమ స్థానం, కబడ్డీలో ప్రథమ స్థానం, కోకో పోటీల్లో ప్రథమ స్థానం సాధించారని తెలిపారు. పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబులుగా విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తూనే, మరోవైపు క్రీడల్లోనూ అగ్రస్థానాన్ని సాధించడం విజయ క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన, ఆత్మవిశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. పరుగు పందెం వంటి వ్యక్తిగత విభాగాలతో పాటు కబడ్డీ, కోకో, రిలే వంటి జట్టు విభాగాల్లోనూ ప్రథమ స్థానాలు సాధించడం విజయ బహుముఖ క్రీడా ప్రతిభకు అద్దం పడుతోందని చెప్పారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరచి, పోలీసు శాఖకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిన విజయను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారని సిఐ వినోద్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జుత్తు పురుషోత్తం, ఎఎస్ఐలు జెర్రిపోతుల గోవిందరావు, యజ్జల తాతయ్యలు, హెడ్




కానిస్టేబుళ్ళు కిరణ్, గోవిందరావు, హోం గార్డులు రాజు, దేవి, స్టేషన్ సిబ్బంది అభినందించారు.

# గూడూరు ఆకుమర్రు గ్రామం లో అభివృద్ధి పనులు జరగటం లేదు

## జిల్లా పరిషత్ నిధులు ఆకుమర్రు గ్రామానికి 18 లక్షల అభివృద్ధి నిధులకు ఆటంకం

**గూడూరు సెప్టెంబర్ 10(మీ వార్త ప్రతినిధి)** గూడూరు మండలం ఆకుమర్రు గ్రామం ప్రజలందరూ కలిసి ఆకుమర్రు స్పెషల్ ఆఫీసర్ గారైనటువంటి గూడూరు ఎమ్మార్వో ని కలవడం జరిగినది. దీనికి గల కారణం ఏమిటంటే గత మూడు నెలల మట్టి మాకు మా జిల్లా చైర్ పర్సన్ ఉప్పాల హారికా రాము జిల్లా పరిషత్ నిధులను ఆకుమర్రు గ్రామానికి 18 లక్షల రూపాయలు శాంక్షన్ చేయటం జరిగింది. మా ఊరు స్మశాన వాటిక, విశ్రాంతి షల్టర్ మరియు మిగతాయి సిసి రోడ్స్ ఇవ్వటం జరిగినవి. ఈ మొత్తం వర్కులకు సంబంధించి మొత్తం వర్కులకు సంబంధించి మా పంచాయతీ సెక్రెటరీ అయినటువంటి సుష్మ గత మూడు నెలల బట్టి పంచాయతీ తీర్మానం మేము అడుగుతూ జరుగుతున్నది. ఇదిగో రేపు ఇదిగో మరుసటి రోజు అంటూ ఈ మూడు నెలలో కాలయాపన మేడం గారు చేయడం జరిగినది. ఈరోజు అయినా ఈ నెల 20 నాలుగో తారీఖుకి జిల్లా పరిషత్తు జడ్పిటిసి మెంబర్లు పదవి కాలం ముగియటంతో మేము ఇంకా ఉన్నది వన్ మంత్ ఎనని ఈరోజు స్పెషల్ ఆఫీసర్ అయిన గూడూరు ఎమ్మార్వో ని కలవడం జరిగినది ఎమ్మార్వో గారిని కలిసి ఈ వర్కులకు సంబంధించి తీర్మానం ఇవ్వమని అర్జీ పెట్టడం జరిగినదియోని అడగటం



జరిగినది కానీ సెక్రటరీ మూడు నెలల బట్టి ఇబ్బంది పెట్టి మాకు ఇవ్వకుండా చాలా ఇబ్బందులకు గురిచేస్తుంది వాళ్ళ ఆపమన్నారు, వీళ్ళ ఆపమన్నారు ఇవ్వొద్దు. అన్నారు అని చాలా ఇబ్బందులకి గురిచేసిందిచేసింది సెక్రటరీ సెక్రెటరీ ఈరోజు సెక్రటరీ ని కూడా మేడం దయవుంచి ఉన్నది ఒక నెల లో గాని సిసి రోడ్లు గాని కొద్దిగా దయుంచి తీర్మానం ఇస్తే వేసే కాంట్రాక్టర్ రెడీగా ఉన్నారు అని మేము రిక్వెస్ట్ చేసితం కూడా జరిగింది. నన్ను ఈ తీర్మానం ఇవ్వద్దన్నారని మేడం మాకు చెప్పడం జరిగింది. గ్రామ ప్రజలకి. అదేంటి మేడం ఎవరు వద్దన్నారు. అంటే పేరు చెప్పట్లేదు ఊరు డెవలప్మెంట్ కి అడ్డుకోవడం ఏంటి మేడం ఎవరైనా ఒకటే కదా రోడ్లు గాని బర్రెల గ్రౌండ్లో షెల్టర్ గాని అందరికీ ఉపయోగపడేదిగా మేడం అని మేడం గారిని మేము అడగటం జరిగినది కానీ మేడంగారు రోజుకు ఒక మాట మాట్లాడటం జరుగుచున్న ది మాకు తీర్మానం ఇవ్వ దానికి రేపు మేడం ఆకు మర్రు వచ్చి ఎమ్మార్వో చూసి తీర్మానం ఇస్తా అన్నారు దానికి ఆ కుమార్ గ్రామ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేసి తిరిగి ఆకుమర్రు వచ్చి ఉన్నాము కానీ రేపు ఎమ్మార్వో వచ్చి చూసి తీర్మానం ఇస్తానని చెప్పారు.ఆకుమర్రు గ్రామ ప్రజలు....

# పండుగ వాతావరణం తలపించేలా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు -పనతల సురేష్

## స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా జెండా ఎగరాలి -నిర్మలా కిషోర్

**విజయవాడ, సెప్టెంబర్ 9 ( మీ వార్త ప్రతినిధి ):** భాజపా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కోస్తాంధ్ర జోనల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ఒంగోలు, బాపట్ల నెల్లూరు, తిరుపతి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తో పాటు రాష్ట్ర పదాదికారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి సభా అధ్యక్షులు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు పనతల సురేష్ పలు అంశాలు చర్చించారు. ముఖ్యంగా జిల్లాల వారీగా కమిటీలు, మండల కమిటీలు దసరా పండుగ లోపు పూర్తి చెయ్యాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉత్సాహవంతులు పోటీ చేయాలి అనే వ్యక్తులు పార్టీ ఆదేశిస్తే తప్పక పోటీ చేసి గెలుపుకు ప్రయత్నం చేయాలని ఆదేశించారు. సెప్టెంబర్ 17 భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన కార్యక్రమం సందర్భంగా నెల రోజులపాటు "సేవా సంకల్ప అభియాన్ " పేరుతో పలురకాల సేవా కార్యక్రమాలు చేయాలని కార్యక్రమాల



జాబితా కేంద్ర పార్టీ రాష్ట్ర పార్టీకి రాష్ట్ర పార్టీనుండి మోర్చాలకు జాబితా ఇచ్చిన ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఇంచార్జి శ్రీమతి నిర్మలా కిషోర్ బొల్లిన మాట్లాడుతూ పార్టీలో మోర్చాల పాత్ర చాలా కీలకం అని 7 మోర్చాలు ఏడు గుర్రాల వాలే పార్టీ కోసం పరుగులు తియ్యాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్ర పార్టీ లో ఎస్సీ మోర్చా కార్యక్రమాల విషయంలో ప్రథమ స్థానంలో ఉందని దానిని నిలబెట్టే ప్రయత్నంలో భాగంగా అందరూ భాగస్వాములయ్యి సేవా సంకల్ప అభియాన్ విజయవంతం చేయాలని నాయకులను ఉద్దేశించి ప్రశాంగించారు. ప్రస్తుతం రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్స్ ఆధారంగా కేటాయించిన స్థానాల్లో ఔత్సహికులు తమ అభిప్రాయాన్ని రాష్ట్ర అధ్యక్షులు సురేష్ నేరుగా తెలిపితే అయన రాష్ట్ర పార్టీతో మాట్లాడి సిటు కేటాయించటంకోసం ప్రయత్నం చేస్తారని అలానే ప్రస్తుతం మనం ఎన్ డి ఏ కూటమిలో భాగంగా మనవంతు ప్రయత్నం చేసి కూటమి గెలుపుకు కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, పేరిచర్ల ఉదయ్ కుమార్, జి రాకేష్ చద్దా, బస్వారాజ్ పాల్గొనగా రాష్ట్ర పదాధికారులు వుల్లూరి గంగాధర్, కంతేటి బ్రహ్మయ్య, ఏనుముల నాగేశ్వరరావు, మేకల లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు సర్వశుద్ధి రాజు పాల్గొన్నారు.

# పెడన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు లెక్చరర్స్ కావలెను.......

## ప్రిన్సిపాల్... బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల

**పెడన సెప్టెంబర్ 10(మీ వార్త ప్రతినిధి)** ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెడన : తేది: 09.09.2026 త్రికా ప్రకటన ఎలక్ట్రికల్ టెక్నీషియన్ (ఈ టి), మెడికల్ లాబ్ టెక్నీషియన్ (ఎం ఎల్ టి) వోకేషనల్ కోర్సుల గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం ఎస్.బి.ఎన్. ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెడన యందు ఎలక్ట్రికల్ టెక్నీషియన్ (ఈ టి) మరియు మెడికల్ లాబ్ టెక్నీషియన్ (ఎం ఎల్ టి) వోకేషనల్ కోర్సులను బోధించడానికి, గెస్ట్ ఫ్యాకల్టీగా అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఎలక్ట్రికల్ టెక్నీషియన్ (ఈ టి) కోర్సు అర్హత: 50% పైగా మార్కులతో పాస్ బి టెక్ (ఈ ఈ ఈ) అర్హత కలిగి ఉండాలి. మెడికల్ లాబ్ టెక్నీషియన్ (ఎం ఎల్ టి) కోర్సు అర్హత: ఎమ్మెస్సీ మైక్రోబయాలజీ లేదా ఎం బి బి ఎస్ లేదా అర్హత 50% మార్కులతో పాస్ కలిగి ఉండాలి. దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ: 10 సెప్టెంబర్ 2026. ఇంటర్వ్యూ తేదీ: 11 సెప్టెంబర్ 2026 ఉదయం 10:00 గంటలకు కళాశాల యందు నిర్వహించబడును. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు హాజరు కావాలని ప్రిన్సిపల్ కోరారు.

# నడకతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు:డాక్టర్ వనచర్ల విజయలక్ష్మి




**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 10 (మీ వార్త ప్రతినిధి)** నడకతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఎయిర్ స్ట్రిప్ మహిళా వాకర్స్ అధ్యక్షురాలు డాక్టర్ వనచర్ల విజయలక్ష్మి అన్నారు.హౌసింగ్ బోర్డు కాలనీలోని హేమగిరి పాఠశాలలో గురువారం నిర్వహించిన మారథాన్ వాక్ లో ఆమె పాల్గొని మాట్లాడారు. రోజూ క్రమం తప్పకుండా నడిస్తే గుండె జబ్బులు, షుగర్, బీపీ, ఊబకాయం వంటి సమస్యలు దూరమవుతాయన్నారు.నడక వల్ల శరీరానికి రక్త ప్రసరణ మెరుగుపడి, మానసిక ఒత్తిడి తగ్గి, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ రోజూ కనీసం అరగంట నడవాలని సూచించారు. ప్రజల్లో నడక పట్ల ఆసక్తి పెంచేందుకే ఈ వాక్ నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆరోగ్య సూత్రాల ప్లకార్డులు ప్రదర్శించారు. కుంట్ల కనకదుర్గ, ఇందిరా కుమారి, వెంకటలక్ష్మి, వనచర్ల నాగేంద్రప్రసాద్, రామ్మోహన్రావు, యోహాన్, అత్తిలి శ్రీనివాసు పాల్గొన్నారు.

# ఒనుకొండలో జనసేన బృందం పర్యటన.

## గ్రామ సమస్యలపై డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తామని హామీ.





**అనంతగిరి,సెప్టెంబర్ 10 ( మీ వార్త )** అనంతగిరి మండలం లంగుపర్తి పంచాయతీ పరిధిలోని ఒనుకొండ గ్రామంలో జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి ఆధ్వర్యంలో పార్టీ బృందం పర్యటించింది.ప్రతి వీధి తిరుగుతూ గ్రామస్తుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.?ఈ సందర్భంగా మంచినీటి ఎద్దడి,సరియైన రహదారి లేకపోవడం, వర్షాకాలంలో రాకపోకలకు ఆటంకంగా ఉన్న గడ్డపై బ్రిడ్జి నిర్మించాలనే ప్రధాన సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తెచ్చారు.తాగునీటి సమస్యపై చిట్టం మురళి వెంటనే స్పందించి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈతో ఫోన్లో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.?అలాగే రోడ్డు,బ్రిడ్జి నిర్మాణాలకు సంబంధించి గ్రామస్తుల సమస్యలను అధికారులతో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో నాయకులు పాంగి లక్ష్మణ్,సాగర మధు, నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువతా.. సరదా కోసం ప్రాణాలతో చెలగాటం వద్దు

## డీఎస్పీ నాగరాజు హెచ్చరిక...



మార్కాపురం : సెప్టెంబర్ 11 (ప్రకాశం ఁ మార్కాపురం జిల్లా మీ వార్త ప్రతినిధి) వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్, నల్లమల్లసాగర్‌లో ఈత సరదా కోసం వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని మార్కాపురం డీఎస్పీ నాగరాజు, సర్కిల్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి యువతను హెచ్చరించారు. ఇటీవల ఫీడర్ కెనాల్‌లో ఈతకు వెళ్లి యువకులు గల్లంతైన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ సూచనలు చేశారు. కాలువల్లో నీటి ప్రవాహం, లోతు ఎప్పుడు ఎలా ఉంటుందో అంచనా వేయలేమని, ఏమాత్రం అవగాహన లేకుండా నీటిలోకి దిగడం అత్యంత ప్రమాదకరమని తెలిపారు. సరదా కోసం ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లవద్దని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల కదలికలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు పోలీసుల సూచనలు పాటించి ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని డీఎస్పీ నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ అల్తాఫ్ హుస్సేన్, పట్టణ ఎస్సై విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థి తౌషిక్ మృతి కేసులో తల్లి ఆత్మహత్యాయత్నం

**న్యాయం చేయాలంటూ దీక్ష చేస్తున్న మౌలాబీ.. పరిస్థితి విషమించడంతో ఆస్పత్రికి తరలింపు**

ప్రకాశం జిల్లా : సెప్టెంబర్ 11
**(ప్రకాశం ఉ మార్కాపురం జిల్లా మీ వార్త ప్రతినిధి)**
సింగరాయకొండ చైతన్య కోచింగ్ సెంటర్‌లో విద్యార్థి తౌషిక్ మృతి ఘటనకు సంబంధించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేస్తున్న అతని తల్లి మౌలాబీ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన సింగరాయకొండలో కలకలం రేపింది. తన కుమారుడి మృతికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఆమె కొంతకాలంగా ఆందోళన చేస్తున్నట్లు సమాచారం.
ఈ క్రమంలో గురువారం దీక్షా ప్రదేశంలో మౌలాబీ ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. వెంటనే స్పందించిన కుటుంబ సభ్యులు, ఆందోళనకారులు ఆమెను చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అయితే పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలులోని సంఘమిత్ర ఆస్పత్రికి తరలించినట్లు తెలిసింది. తౌషిక్ మృతి వెనుక అసలు కారణాలు ఏమిటి? ఘటనకు ఎవరి బాధ్యత ఉంది? కోచింగ్ సెంటర్ నిర్వహణలో ఏమైనా నిర్లక్ష్యం జరిగిందా? లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని కుటుంబ సభ్యులు, ఆందోళనకారులు కోరుతున్నారు. ఇప్పటికే న్యాయం కోసం తల్లి దీక్షకు దిగిన నేపథ్యంలో తాజాగా ఆత్మహత్యాయత్నం చోటుచేసుకోవడం ఘటన తీవ్రతను మరింత పెంచింది. విద్యార్థి మృతి ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, మౌలాబీ ఆరోగ్య పరిస్థితిపై తక్షణ వైద్యపరమైన చర్యలు




తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులు స్పందించి, ఆరోపణలు ఎదుర్కొంటున్న అంశాలపై పారదర్శకంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

## మద్దిపాటి భాస్కరరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన వైసీపీ ఇంచార్జి కంభం విజయరాజు



**లింగపాలెం, సెప్టెంబర్ 9 ( మీ వార్త విలేఖరి ):**మండల పరిధిలోని బోగోలు పంచాయతీ వెంకటాపురం గ్రామం వైఎస్ఆర్సిపి నాయకులు మద్దిపాటి భాస్కరరావు మాతృమూర్తి రాజేశ్వరి ఇటీవల మృతి చెందారు. గురువారం వారి కుటుంబ సభ్యులను చింతలపూడి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ కంభం విజయరాజు పరామర్శించి వారి కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతి ని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో లింగపాలెం మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు అన్నపనేని శాంతారావు , పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**ప్రతి ఏడాది వేలాది విగ్రహాలు అందించడం అభినందనీయం ..**

**భీమవరం జైత్ర మీడియా సొల్యూషన్స్ ఆధ్వర్యంలో "5 వేలు ఉచిత మట్టి వినాయక ప్రతిమలను" పంపిణీ చేసిన ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ సీతారామలక్ష్మి**

**భీమవరం : సెప్టెంబర్ 10 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, పర్యావరణ పరిరక్షణకు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. జైత్ర మీడియా సొల్యూషన్స్ (భీమవరం డాట్ కామ్), వెస్ట్ బెర్రీ స్కూల్, శ్రీభగవాన్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో "5 వేల ఉచిత మట్టి వినాయక ప్రతిమ"లను జెపి రోడ్డులోని శ్రీభగవాన్ ప్లాజా వద్ద ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి లచేతుల మీదుగా పంపిణి చేశారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలనే సంకల్పంతో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం అభినందనీయమని, ప్రతిక్షణం వాతావరణ కాలుష్యంతో మనిషి జీవిస్తున్నాడని, శబ్ద, జల వాయువు కాలుష్యాలతో అంతుపట్టని వ్యాధులు సంక్రమిస్తున్నాయని, వినాయక చవితి పూజలో మట్టి విగ్రహాలతోనే పూజించి



పర్యావరాన్ని కాపాడాలని అన్నారు. గత 14 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు సుబ్బరాజును అభినందించారు. మాజీ ఎంపీ సీతారామలక్ష్మి మాట్లాడుతూ భారతీయులందరూ సంప్రదాయంగా జరుపుకునే తొలి పండుగ వినాయక చవితి అని, ఆ చవితి వేడుకలకు వేలాది విగ్రహాలను ఉచితంగా అందించడం గొప్ప విశేషమని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం.. అనే నినాదంతో ప్రతిఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. వెస్ట్ బెర్రీ స్కూల్ డైరెక్టర్ నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, శ్రీభగవాన్ ట్రేడర్స్ నడింపల్లి వెంకట రామరాజు, శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటి డైరెక్టర్ యర్రంశెట్టి శివకృష్ణ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను మట్టి విగ్రహాలతోనే చేయాలనీ, జైత్ర బిజినెస్ సొల్యూషన్స్ సంస్థ గత 14 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వబిలిశెట్టి రామకృష్ణ, పత్తి హరివర్ధన్, మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్, కారుమూరి సత్యనారాయణ మూర్తి, ఆదిత్య శ్రీనివాస్, భట్టిప్రోలు శ్రీనివాసరావు, యర్రంశెట్టి లక్ష్మణ్, ఆకుల కృష్ణ, యలమంచిలి శ్రీనివాస్, కొమ్ము శ్రీనివాస్, ఆశా కిరణ్, వెస్ట్ బెర్రీ స్కూల్, ఆదిత్య స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల విజయానికి జనసైనికులు కృషి చేయాలి : పుల్లా బాబి



**పెంటపాడు సెప్టెంబర్ 10 (మీ వార్త ప్రతినిధి)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థుల విజయానికి జనసైనికులు కృషి చేయాలని పార్టీ పెంటపాడు మండల అధ్యక్షుడు పుల్లా అన్నారు. పెంటపాడులోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గురువారం సాయంత్రం పెంటపాడు మండలం జనసేన పార్టీ విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పుల్లా బాబి మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో జనసేన పార్టీ చాలా బలంగా ఉందన్నారు. ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు. నియోజకవర్గంలో ఒకప్పటి పార్టీ పరిస్థితిని,నేటి పరిస్థితిని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. దానికి అనుగుణంగా గ్రామాలలో జనసేన పార్టీ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సంసిద్ధం కావాలని పుల్లా బాబి సూచించారు. దానితోపాటు కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. ఎంపీపీ కట్టు బోయిన వెంకటలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ఏర్పాటుకు అధినేత పవన్ కళ్యాణ్ బలంగా కృషి చేశారన్నారు. ఆయన ప్రోత్సాహంతోనే మన ఎమ్మెల్యే బొలిశెట్టి నియోజకవర్గాన్ని ఎన్నడూ లేని రీతిలో అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రజలు కట్టబెట్టిన అధికారాన్ని నిలబెట్టుకుంటూ ప్రజా సేవకై ఆయన అనేక కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ద్వారకతిరుమల పాలకమండలి సభ్యురాలు కసిరెడ్డి మధులత మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పెన్షన్లు అందేలా జనసైనికులు కృషి చేయాలన్నారు. అధికారులతో సంప్రదించి లబ్ధిదారులకు అవసరమయ్యే ప్రతి సహాయములో ముందుండాలని కోరారు. కష్టపడి పని చేసే వారిని పార్టీ గుర్తుంచుకొని సముచిత న్యాయం కల్పిస్తుందని, దానికి తానే ఒక ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొణతాల వెంకట్రావు,ఏఎంసీ డైరెక్టర్ కొవ్వూరి లక్ష్మణ్ రెడ్డి,పార్టీ నాయకులు కొనకళ్ళ హరనాథ్,చేకూరి జగత్ సోమశేఖర (పండు), చామన సురేష్,కట్టుబోయిన కృష్ణ ప్రసాద్, కసిరెడ్డి కృష్ణ కన్నయ్య,కోలా మార్కండేయులు,పాలూరి భూపాల్,దాసరి శ్రీనివాస్,బూరాడ శ్రీనివాస్,మట్టా సత్యనారాయణ, ద్వారబంధం సురేష్,పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నరసాపురం లో 31 వ వార్డులో గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకున్న బొమ్మిడి నాయకర్

**నరసాపురం సెప్టెంబర్ 10 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** నరసాపురం పట్టణంలోని 31వ వార్డులో గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చినమామిడిపల్లిలోని నాగారమ్మ గుడి వెనుక ప్రాంతంలో డ్రైనేజీ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అక్కడ 250మీటర్ల జజ డ్రైన్ మరియు కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పనులను వెంటనే ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న ముగ్గురు లబ్ధిదారుల ఇళ్లకు



స్వయంగా వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మొత్తం రూ.1,89,155 విలువైన జవీ=ఖీ చెక్కులను వారి ఇళ్ల వద్దే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ



పథకాల ద్వారా అవసరమైన సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.

## పవిత్ర పుణ్యక్షేత్రం కలియుగ దైవం తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి

**దర్శించుకున్న- సొసైటీ చైర్మన**



**మామిడికుదురు సెప్టెంబర్ 10 (మీ వార్త విలేఖరి రవి).** పాశర్లపూడి లంక సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికైన అప్పన వీరబాబు మొదటిసారిగా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు మరియు గిడ్డి సత్యనారాయణ గారు కోసం ప్రత్యేక పూజలు చేయించి, మొక్కుబడులు చెల్లించుకుని స్వామివారు ఆశీర్వాదం తీసుకుని, రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని కోరుకున్నారు.

# మొగల్తూరు రామాలయం వద్ద నూతన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

**మొగల్తూరు సెప్టెంబర్ 10మీ వార్తా జిల్లా ప్రతినిధి.** మొగల్తూరు గ్రామంలోని రామాలయం వద్ద గతంలో ప్రారంభమై అసంపూర్తిగా నిలిచిపోయిన అంగన్వాడీ భవనం నిర్మాణం ఎట్టకేలకు పూర్తయింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్ ఈ భవనాన్ని ప్రారంభించారు. 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.7 లక్షల అంచనా వ్యయంతో అంగన్వాడీ భవన నిర్మాణం ప్రారంభమైంది. అయితే సుమారు రూ.4 లక్షల విలువైన పనులు మాత్రమే పూర్తయ్యే సమయానికి ప్రభుత్వం మారడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ అసంపూర్తి భవనంపై దృష్టి సారించకపోవడంతో ఏళ్ల తరబడి భవనం పూర్తి కాకపోవడంతో స్థానిక ప్రజలు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
ఈ సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, అంగన్వాడీ భవనం పూర్తి చేయాల్సిన అవసరాన్ని ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చొరవతో భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అదనంగా



రూ.8 లక్షల నిధులు మంజూరయ్యాయి.
దీంతో గతంలో జరిగిన రూ.4 లక్షల పనులతో పాటు తాజాగా మంజూరైన రూ.8 లక్షల నిధులతో మొత్తం రూ.12 లక్షల వ్యయంతో అంగన్వాడీ భవనం నిర్మాణం పూర్తి చేయించి ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఈరోజు ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తోందని, ఏళ్ల తరబడి అసంపూర్తిగా నిలిచిపోయిన అంగన్వాడీ భవనం



సమస్యను పరిష్కరించి, చిన్నారులకు మెరుగైన వసతులు అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందిని. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అందించేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో నిధులు మంజూరు కావడం వల్ల ఈ భవనం పూర్తయిందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తిష చేసేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు మెరుగైన వాతావరణం, పౌష్టికాహారం, ప్రాథమిక విద్యా సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసలు..



**మామిడికుదురు సెప్టెంబర్ 10 ( మీ వార్త విలేఖరి).**'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా అంబాజీపేటలో నిర్వహించిన గ్రామసభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని, స్థానిక పి.గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పనితీరును, ఆయన అంకితభావాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ?ఎమ్మెల్యే సత్యనారాయణ ఒక విద్యావంతుడని,నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం పట్ల నిరంతరం తపనపడే సమర్థుడైన నాయకుడని సీఎం కొనియాడారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తెస్తూ, నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలనే పట్టుదలతో ఆయన పనిచేస్తున్నారని చెప్పారు. ?ఇదే సందర్భంలో సీఎం మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తేనే తిరుగులేని ఫలితాలు వస్తాయని, 2029 ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులందరూ మళ్లీ విజయం సాధించాలని స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కష్టానికి, నాయకత్వానికి తగిన ఫలితం రావాలని కోరుతూ, ప్రజా ప్రతినిధులందరూ బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కూటమి నాయకులకు, కార్యకర్తలకు సమాజంలో తగిన గౌరవం కాపాడటం సహా ప్రజా సమస్యలను పరిష్కరించే పూర్తి బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన వివరించారు. ప్రజాప్రతినిధులు 24/7 ప్రాతిపదికన ప్రజలకు అందుబాటులో ఉంటూ, సుపరిపాలన అందిస్తూ ముందుకు సాగాలని సీఎం సూచించారు.

# చేనేత సహకార సంఘాల సమస్యలు పరిష్కరించాలి.

**మంత్రి ఎస్. సవిత కు చేనేత కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ వినతి**



**అమరావతి సెప్టెంబర్ 10(మీ వార్త ప్రతినిధి)** రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాల సమస్యలను తక్షణమే పరిష్కరించి, చేనేత కార్మికులకు నిరంతరం పని కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవితను కలిశారు. గురువారం మంగళగిరి--తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని జయభేరి అపార్ట్మెంట్లో ఉన్న మంత్రి కార్యాలయంలో ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు.రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలు ఆర్థిక ఇబ్బందులతో పనిచేయలేని పరిస్థితికి చేరుకున్నాయని నాయకులు తెలిపారు.సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించాల్సిన యారన్ సబ్సిడీ, పావలా వడ్డీ రిబేటు కింద రూ.203 కోట్ల బకాయిలు ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. నిధులు అందక సంఘాలు చేనేత కార్మికులకు పని కల్పించలేకపోతున్నాయని, నాబార్డు రుణాలు సకాలంలో చెల్లించలేక చక్రవడ్డీ భారం పెరుగుతోందని వివరించారు.చేనేత కార్మికులకు చెల్లించాల్సిన త్రిఫ్ట్ ఫండ్ రూ.27 కోట్లలో కేవలం రూ.1.64 కోట్లు మాత్రమే విడుదల చేశారని, మిగిలిన మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. సహకార సంఘాల సీసీ రుణాలను రద్దు చేయాలని, ఆప్కో నుంచి సంఘాలకు రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.ఆప్కోను అభివృద్ధి చేయాలంటే చేనేత సహకార సంఘాలను బలోపేతం చేసి, నిరంతరం చేనేత వస్త్రాల ఉత్పత్తి జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చేనేతకు ఏడాది పొడవునా 20 శాతం రిబేటు కొనసాగించాలని, చేనేతపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేసేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించి, చేనేత సహకార రంగాన్ని బలోపేతం చేసి కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు.సమస్యల పరిష్కారానికి చర్యలు,చేనేత కార్మిక సంఘాల నాయకులు వివరించిన సమస్యలను మంత్రి ఎస్. సవిత సానుకూలంగా విని, చేనేత సహకార సంఘాలు, కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పందించినట్లు నాయకులు తెలిపారు..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ కో--కన్వీనర్లు బండారు ఆనంద ప్రసాద్, పిల్లలమర్రి నాగేశ్వర రావు, పిల్లలమర్రి బాలకృష్ణ, కట్టా శివదుర్గారావు సభ్యులు రామనాథం పూర్ణచంద్రరావు, గొట్టుముక్కల బాలాజీ, అండగుండ నారాయణ, చింత వీరభద్రేశ్వరరావు, డోకుపర్తి రామారావు, యర్రా టార్జాన్, గద్దె బాబు, మురుగుడు సత్యనారాయణ, దామర్ల మోహన్, బండారు మస్తాన్, కౌతరపు వెంకటేశ్వరరావు, గోలి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం అనుకూల పరిస్థితులు అనే అంశంపై విశ్లేషణ



**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 9 ( మీ వార్త ప్రతినిధి ):** చత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్ ప్రసాద్ బాబు అధ్యక్షతన పొలిటికల్ సైన్స్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యం అనుకూల పరిస్థితులు అనే అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ లెక్చరర్ టి వి దుర్గాప్రసాద్ విచ్చేసి ప్రజాస్వామ్యం విజయవంతం అవ్వాలంటే అనుకూలించే పరిస్థితులు అనే అంశంపై మాట్లాడుతూ ప్రజాస్వామ్య విజయవంతం అవ్వాలి అంటే దేశంలో అక్షరాస్యత శాతం పెరగాలని పౌరులు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ప్రతిపక్షాలు నిస్వార్థంగా తమ బాధ్యతను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం విజయవంతం అవ్వాలి అంటే ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా స్వచ్ఛమైన వార్తలను అందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ క్యూ ఎ సి కోఆర్డినేటర్ ఎమ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం విజయవంతం అవ్వాలి అంటే ప్రభుత్వాలు పారదర్శక విధానం ద్వారా పరిపాలన చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు ఎమ్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం విజయవంతం అవ్వాలి అంటే ప్రజలకు ప్రజాస్వామ్యం పట్ల గౌరవం అభిమానం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చరిత్ర అధ్యాపకులు బి. అశోక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం విజయవంతం అవ్వాలి అంటే ప్రజలలో జాతీయ భావాలు ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్ ప్రసాద్ బాబు మాట్లాడుతూ అతిథిగా విచ్చేసిన పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు టి వి దుర్గా ప్రసాద్ కు కళాశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రపంచ ప్రజాస్వామిక దేశాలలో భారతదేశం అగ్రగామి అని నేడు అభివృద్ధి చెందుతున్న దేశాలకు భారతదేశం ఒక రోల్ మోడల్ గా ఉంది అన్నారు. భారతదేశం ఈ ప్రజాస్వామ్యం ద్వారానే మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వం సాధిస్తున్నామని నేడు ఆసియా ఖండంలోని అన్ని దేశాలకు భారతదేశం ప్రజాస్వామ్య పరిరక్షణలో మార్గదర్శకురాలుగా ఉంది అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం విజయవంతం అవ్వాలి అంటే ఆ బరువు బాధ్యత విద్యార్థుల భుజస్కందాలు మీదే ఉంది అన్నారు . ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఆధార్ సేవలు మరింత చేరువ**

**ఆన్‌లైన్‌లో ముందస్తు టోకెన్ బుకింగ్ సదుపాయం**

**భద్రాద్రి కొత్తగూడెం** : కొత్తగూడెం సెప్టెంబర్ న్యూస్):పట్టణంలోని పాత కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన సదుపాయాలు, ఆధార్ సేవల నిర్వహణకు ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, సాంకేతిక పరికరాలు తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, రోజువారీగా ఎంతమందికి సేవలు అందించగల సామర్థ్యం ఉంది, ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు.ఆధార్ సేవా కేంద్రం ద్వారా ప్రజలకు కొత్తగా ఆధార్ నమోదు చేయడం, ఆధార్‌లోని వివరాల సవరణ, చిరునామా మార్పు, మొబైల్ నంబర్ అనుసంధానం తదితర ఆధార్ సంబంధిత సేవలను అందించనున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా రోజుకు సుమారు 300 నుంచి 400 మంది వరకు ప్రజలకు ఆధార్ సేవలు అందించే సామర్థ్యం ఉందని తెలిపారు. దీంతో కొత్తగూడెం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆధార్ సేవలు మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.ఆధార్ సేవలు పొందేందుకు ప్రజలకు ఆన్‌లైన్‌లో ముందస్తు టోకెన్ బుకింగ్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు ముందుగానే ఆన్‌లైన్‌లో అపాయింట్‌మెంట్ తీసుకుని నిర్ణీత సమయంలో ఆధార్ సేవా కేంద్రానికి రావడం ద్వారా తమ సమయాన్ని ఆదా చేసుకోవచ్చని సూచించారు. ఆన్‌లైన్ అపాయింట్‌మెంట్ వెబ్‌సైట్‌ను ద్వారా వినియోగించుకోవచ్చని తెలిపారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఆధార్ ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ అత్యంత ముఖ్యమైన గుర్తింపు పత్రంగా మారిందని, అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు, బ్యాంకింగ్ తదితర అవసరాలకు ఆధార్ అవసరమవుతున్న నేపథ్యంలో ప్రజలకు ఆధార్ సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. కొత్తగూడెంలో నూతన ఆధార్ సేవా కేంద్రం అందుబాటులోకి రావడం ద్వారా జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ఆధార్ సేవల కోసం జిల్లా ప్రజలు హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కొత్తగూడెంలోనే సేవలు పొందే అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు . గతంలో ఆధార్‌కు సంబంధించిన వివిధ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లడం వల్ల ప్రజలకు ప్రయాణ సమయం, ఖర్చులు పెరిగేవని, ప్రస్తుతం స్థానికంగానే ఆధార్ సేవలు అందుబాటులోకి రావడంతో ఆ ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. ఆధార్‌కు సంబంధించిన సేవల కోసం ప్రజలు ఈ

## కోస్తే కన్నీళ్లు...కోయకుండానే కన్నీళ్లు పెట్టిస్తున్న ఉల్లిపాయల ధరలు!



**తాడేపల్లిగూడెం , సెప్టెంబర్ 10 ,(మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెంలో సామాన్యుడి జేబు పై ఉల్లిపాయ ధరలు ప్రభావం చూపిస్తున్నాయి. ఉల్లి ధరలు కిలో రూ.60 ల వరకు పెరిగాయి.దీంతో కూరలో ఉల్లిపాయ వేయాలంటే భయపడే పరిస్థితి వచ్చింది. తాడేపల్లిగూడెం ఉల్లి మార్కెట్లో మొన్నటి దాకా కిలో రూ.20 లు పలికిన ధరలు ఒకే సారిగా పెరిగాయి.ప్రస్తుతం కిలో ఉల్లి ధర రూ.60 లు నుంచి రూ.70 లు మధ్యలో పలుకుతున్నాయి.ఈ పరిస్థితుల్లో ఉల్లిపాయలు కొనాలంటేనే సామాన్య ప్రజలు భయపడిపోతున్నారు. ప్రజలకు సరైన ఉపాధి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఉల్లికి రెక్కలు వచ్చి ఆకాశాన్ని అంటడంతో సామాన్యుడి కూరల్లో ఉల్లి కనుమరుగైంది. నిప్పుకి ఆద్యం తోడైనట్లు నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో ప్రజలు మరింత ఆందోళనకు గురవుతున్నారు. ఉల్లిపాయల ధరలు ఇప్పుడు మరింత పెరగడంతో సామాన్యుల ఇంటి బడ్జెట్ పై భారం పడుతుంది.తాడేపల్లిగూడెం మార్కెట్ కి మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూల్ ప్రాంతం నుంచి ఉల్లిపాయలు సరఫరా అవుతున్నాయి.ఉల్లి కొత్త పంట రావడంలో జాప్యం , ప్రధాన ఉల్లి సాగు ప్రాంతాలలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా సరఫరా తగ్గి , ధరలు భారీగా పెరిగాయని ఉల్లిపాయల వ్యాపారస్తులు పేర్కొన్నారు. దీంతో కొత్తగా ఉల్లిపాయలు రాకపోవడం వల్ల ధరలు అధికంగా పెరిగే అవకాశం ఉంది.డిసెంబర్ నాటికి కొత్త పంట పెద్ద మొత్తంలో ఉల్లిపాయల మార్కెట్ కి వచ్చే అవకాశం ఉందని అప్పుడు పరిస్థితి మెరుగుపడవచ్చని ఉల్లి ధరలు తగ్గుతాయని ఉల్లిపాయల వ్యాపారస్తులు తెలిపడంతో,ఉల్లి ధరలు తగ్గించాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తూంకుంట నర్సారెడ్డి పరామర్శించిన నాగిరెడ్డి



**కూకట్పల్లి** : గజ్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తూంకుంట నర్సారెడ్డి మొన్న గజ్వేల్ నియోజకవర్గం లో బి.ఆర్.ఎస్ గుండాల చేతిలో గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తెలుసుకున్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి ముందుగా నిమ్స్ ఆసుపత్రి సూపరిండెంట్ సత్య నారాయణని కలసి వారి ఆరోగ్యం పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తూముకుంట నర్సారెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి సంజీవ రావు, చందిరి కొండల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అశోక్ ముదిరాజ్, మహేష్ లు పాల్గొన్నారు.

## వెయ్యి రోజులు గడిచినా హామీలు అమలు కాలేదు...

## ప్రతి ఇంటికి 'బాకీ కార్డు..

మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు.



**కూకట్పల్లి** : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి, వెయ్యి రోజులు గడిచినా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ప్రభుత్వం ప్రజలకు బా కిపడ్డ కార్డులను రిక్షా పుల్లర్స్ కాలనీ లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి బాకీ కార్డులను మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు, 100 రోజుల్లో అమలు చేస్తామని ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మి అధికారాన్ని అప్పగించారని అన్నారు. అయితే ప్రభుత్వం ఏర్పడి సుమారు వెయ్యి రోజులు గడుస్తున్నా అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. మహిళలకు, రైతులకు, యువతకు, నిరుద్యోగులకు, పేదలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడానికే ప్రతి ఇంటికి వెళ్లి 'బాకీ కార్డులు' అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, ఆంజనేయులు ప్రవీణ్ ,విక్రమ్,కిరణ్,రవి,శానప్ప,రాజు,శేఖర్,యాదగిరి,ఆనంద్, వెంకన్న,జగదీష్,చందు, రామ్మూర్తి, శైలజ, కుమార్, నగేష్,సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112